

బీ అలర్ట్.. పిడుగులతో కూడిన భారీ వర్షాలు..

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



విజాసానికి, వినాశనానికి మధ్య పోరు.. బీహార్ ఎన్నికల ప్రచారంలో జేపీ నడ్డా

సంపుటి : 03 సంచిక : 251 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 23-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉంది



- వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించిన కుమార్తె సునీత
- మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అభ్యర్థిస్తూ పిటిషన్ దాఖలు
- సుప్రీంకోర్టు సూచనల మేరకే ట్రయల్ కోర్టులో పిటిషన్
- సాక్షులను ప్రభావితం చేస్తున్నారని పిటిషన్‌లో ఆరోపణ

మిగతా 2లో

సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమలకు తక్షణమే అనుమతులన్న చంద్రబాబు

విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు యూఏఈ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

యూఏఈ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు

నెల్లూరు, ప్రకాశం, కడప సహా ఐదు జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపాలని ఆదేశం

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు దుబాయ్‌లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఐఐ నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని, ఏపీలోని అపార అవకాశాలను యూఏఈ పారిశ్రామికవేత్తలకు వివరించారు.

### ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ రూ. లక్ష కోట్ల

# పెట్టుబడి పెడుతోంది

దుబాయ్‌లో ఏపీ రోడ్‌షో సక్సెస్..

సీఎం ప్రజెంటేషన్‌కు స్టాండింగ్ ఓవేషన్

రాష్ట్రంలో భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో సమీక్ష

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు దుబాయ్‌లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఐఐ నిర్వహించిన మిగతా 2లో



"మీరు సరైన పారిశ్రామిక ప్రతిపాదనలతో వస్తే, అవగాహన ఒప్పందాలతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు తక్షణమే ఆమోదం తెలుపుతాం. ముందుగా ఏపీకి రండి, ఇక్కడి ప్రభుత్వ విధానాలను, అవకాశాలను పరిశీలించండి, ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి" అని వారికి భరోసా ఇచ్చారు.

## మొన్నటి వరకు నన్ను దేవుడన్నారు



- ఎమ్మెల్యే కొలికపూడి ఆరోపణలపై స్పందించిన ఎంపీ కేశినేని చిన్ని
- మొన్న దేవుడన్న వ్యక్తికి ఇప్పుడు దెయ్యంలా కనిపిస్తున్నానా అని ప్రశ్న
- టికెట్ కోసం రూ.5 కోట్లు అడిగారంటూ కొలికపూడి ఆరోపణ

విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. మిగతా 2లో

## సరిహద్దుల నిర్ధారణకు ఒకే చెప్పిన తాయిలాండ్-కంబోడియా

తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది.




తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది. ఇటీవల ఇరు దేశాల సైన్యం ఇదే వ్యవహారంలో మిగతా 2లో

## మనుషులకు ఉద్యోగాలుండవ్

భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టీసీఎస్, యాక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు ఏఐని మిగతా 2లో

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

రష్యాకు చెందిన రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలపై అమెరికా కొత్త ఆంక్షలు

శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడమే ప్రధాన కారణం



ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు శాంతి చర్చల విషయంలో ముందుకురాని రష్యాపై అమెరికా తన వైఖరిని కఠినతరం చేసింది. రష్యా ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై కొత్త ఆంక్షలను విధిస్తున్నట్లు మిగతా 2లో

## ఈ నెల 25 నుంచి 'జనం బాట'



- తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.
- ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు సంప్రదాయంగా స్వాగతం పలికారు.
- ఆమెకు అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు

మిగతా 2లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన సముదాయ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

దీన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.

అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు.

### రోడ్ల పనులు వేగంగా

# పూర్తి చేయాలి

ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి కావాల్సిందే: డెడ్ లైన్ పెట్టిన రేవంత్

ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలి

వచ్చే జూన్ నాటికి నిర్మాణాల్నీ కూడా పూర్తి చేయాలి

అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన సముదాయ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దీన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరాలకు మిగతా 2లో

### ఎంఐఎం గూండాలను

## సర్కార్ పోషిస్తోంది



- పోచారం ఐటీ కారిడార్‌లో గోసంరక్షణ కార్యకర్త సోనుసింగ్ అలియాస్ ప్రశాత్ సింగ్ కాల్పుల ఘటనను హిందూ సంఘాలతో పాటు బీజేపీ, బీజేవైఎం లు తీవ్రంగా ఖండించాయి.
- ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నారు
- ఈ రాష్ట్రంలో మతోన్మాద అల్లర్లను ప్రేరేపిస్తూ హిందువులను అణచివేసేలా నిరంకుశంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీజేవైఎం డీజీపీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చింది.

పోచారం ఐటీ కారిడార్‌లో గోసంరక్షణ కార్యకర్త సోనుసింగ్ అలియాస్ ప్రశాత్ సింగ్ కాల్పుల ఘటనను హిందూ సంఘాలతో పాటు మిగతా 2లో

### అలర్ట్‌గా ఉండండి..

# ప్రజలు ఇబ్బంది పడొద్దు

తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మున్సిపల్ కమిషనర్లను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు.

మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.




రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మున్సిపల్ కమిషనర్లను మిగతా 2లో

### మోదీ అందుకే కౌలాలంపూర్ వెళ్లడం లేదు



అక్టోబర్ 26 నుండి 28 వరకు మలేసియాలో జరగనున్న ఆసియాన్ సమ్మిట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొంటారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడిన సందర్భంగా మోదీ ఈ విషయాన్ని తెలియజేశారు.

అక్టోబర్ 26 నుండి 28 వరకు మలేసియాలో జరగనున్న మిగతా 2లో

### ఆయన మానసిక ఆరోగ్యంపై

# అనుమానాలున్నాయి

అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలపై స్పందించిన జగన్

బాలకృష్ణ తాగి మాట్లాడారంటూ సంచలన ఆరోపణలు

తాగి మాట్లాడే వ్యక్తిని ఎలా అనుమతిస్తారని ప్రశ్న

అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదంటూ తీవ్ర విమర్శలు

మెగాస్టార్ చిరంజీవిపై ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే



నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల దుమారం కొనసాగుతోంది. మిగతా 2లో

## సరిహద్దుల నిర్ధారణకు ఒకే చెప్పిన తాయిలాండ్-కంబోడియా

ఒకరిపై మరొకరు దాడులు కూడా చేసుకున్నారు.అయితే తాజాగా తాయిలాండ్–కంబోడియా దేశాలు.. సరిహద్దుల నిర్ధారణకు అంగీకరించాయి. జాయింట్ బౌండరీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. చర్చల్లో భాగంగా తాత్కాలిక సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయడం, పాత ఫ్రెంచ్ యుగం నాటి బౌండరీ పిలర్స్‌ను తిరిగి స్థాపించడం, అలాగే సరిహద్దు ప్రాంతాల్లో ఆధునిక సాంకేతికతలతో సర్వేలు నిర్వహించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా లైడార్ వంటి ఆధునిక మ్యాపింగ్ పద్ధతులను వినియోగించేందుకు సిద్ధం అయ్యారు.ఈ చర్యల ద్వారా రెండు దేశాల మధ్య గతంలో చోటుచేసుకున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ ఒప్పందం తాత్కాలిక స్వరూపంలోనే ఉందని అధికారులు వెల్లడించారు.

## మనుషులకు ఉద్యోగాలుండవ్

ఉపయోగించుకుంటూ భారీగా ఉద్యోగులను తొలగించేసిన సంగతి తెలిసిందే.తాజాగా అమెజాన్ కూడా ఇదే ప్రకటన చేసింది. 2027 నాటికి కనీసం 1.6 లక్షల ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపింది. ఈ స్థానాలను ఏఐ, రోబోట్స్‌తో నింపనున్నారట.దీనిపై స్పందించిన ఎలాన్ మస్క్.. 'అన్ని ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేస్తుంది. భవిష్యత్తులో పని చేయడం అనేది ఆప్షనల్‌గా మారుతుంది. అంటే సొంతంగా కూరగాయలు పండించుకోవాలా? లేదంటే మార్కెట్లో కొనాలా? అనే ఆప్షన్‌లా అన్నమాట' అని మస్క్ పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో ఏఐ ఎదుగుదలతో ప్రపంచం మారిపోతుందని, ప్రజలంతా అధిక ఆదాయ వర్గంగా మారతారని చెప్పారు. సొంతంగా పూర్తి ఏఐ టెక్నాలజీతో 'మాక్రోహార్డ్' అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టిన మస్క్ ఇలాంటి కామెంట్స్ చేయడంతో.. అందరిలో టెన్షన్ పెరిగిపోతోంది.ఇండస్ట్రీ అభివృద్ధిలో అందరి కన్నా ముందుండే మస్క్ ఇలా అన్నాడంటే.. నిజంగా ఉద్యోగాలన్నీ పోతాయేమో అని ఆందోళన చెందుతున్నారు.

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచి, ఆయన్ను చర్చల వేదికపైకి తీసుకురావడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేసింది.ఈ ప్రకటన వెలువడటానికి ఒక రోజు ముందే, పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "పుతిన్‌తో మాట్లాడిన ప్రతిసారీ చర్చలు బాగానే సాగుతాయి, కానీ అవి ఎక్కడికీ దారితీయడం లేదు" అని ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్, ఒక్కసారిగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ఆయన విదేశాంగ విధానంలో వచ్చిన పెద్ద మార్పుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ఈ అర్థంలేని యుద్ధాన్ని ముగించడానికి పుతిన్ నిరాకరిస్తున్నందువల్లే ఈ ఆంక్షలు అవసరమయ్యాయి" అని తెలిపారు. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్, లుకాయిల్ అనే ఈ రెండు కంపెనీలు రష్యా యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## ఎంఐఎం గూండాలను సర్కార్ పోషిస్తోంది

బీజేపీ, బీజేవైఎం లు తీవ్రంగా ఖండించాయి.ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఈ రాష్ట్రంలో మతోన్మాద అల్లర్లను ప్రేరేపిస్తూ హిందువులను అణచివేసేలా నిరంకుశంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీజేవైఎం డీజీపీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. అయితే, డీజీపీ కార్యాలయానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుతో సహా ఆ పార్టీ నేతలను పోలీసుల అసెంబ్లీ ఎదుట అడ్డుకున్నారు. అనంతరం వారు డీజీపీ కార్యాలయంలో చొచ్చుకొళ్లేందుకు ప్రయత్నించగా.. రాంచందర్ రావుతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మీడియాతో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. పోచారంలో గోరక్షక్ కార్యకర్తపై ఎంఐఎం దుండగులు తుపాకీతో కాల్పులు జరిపారని ఆరోపించారు. ఆ ఘటనను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఇదే విషయమై తాము డీజీపీకి మెమోరాండం ఇవ్వడానికి వస్తే.. పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారని ఆరోపించారు.

## ఈ నెల 25 నుంచి 'జనం బాట'

తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం కవిత మూల విరాట్‌ను దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచరం ఇచ్చారు. అయితే, ఈ నెల 25 నుంచి 'జనం బాట' పేరుతో యాత్రను ప్రారంభించబోతున్నారు. ఈ క్రమంలోనే ఆమె యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, సంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడం, విదేశాల్లో స్థిరపడిన తెలుగు సమాజంలో ఐక్యతను పెంపొందించడం, తెలంగాణ ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత 'జనం బాట' యాత్ర కొనసాగనుంది.

## అసలు నిందితులు తప్పించుకునే ప్రమాదం ఉంది

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరపాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ ఎన్. సునీతారెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తదుపరి దర్యాప్తు కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల సూచించిన నేపథ్యంలో, ఆమె ఈ పిటిషన్‌ను దాఖలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ కేసులో దర్యాప్తును కేవలం కొందరికే పరిమితం చేస్తే అసలైన సూత్రధారులు తప్పించుకునే ప్రమాదం ఉందని, ఇప్పటికే తండ్రిని కోల్పోయి తీవ్ర వేదనలో ఉన్న తనకు అన్యాయం జరగకూడదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సాక్షులను ప్రభావితం చేసేందుకు తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని స్వయంగా సీబీఐ, ఏపీ పోలీసులే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారని ఆమె గుర్తుచేశారు.ఈ కేసులో ఐదో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి, కడప జైలులో అప్రూవర్‌గా మారిన నాలుగో నిందితుడు దస్తగిరితో భేటీ అయి, ఆయన్ను ప్రలోభపెట్టేందుకు, బెదిరించేందుకు ప్రయత్నించారని సునీత ఆరోపించారు.

## మొన్నటి వరకు నన్ను దేవుడన్నారు

టికెట్ కోసం తనను రూ.5 కోట్లు డిమాండ్ చేశారంటూ కొలికపూడి చేసిన ఆరోపణలపై ఎంపీ చిన్ని తీవ్రంగా స్పందించారు. "మొన్నటి వరకు నన్ను దేవుడు అన్నారు. ఇప్పుడు దెయ్యంలా ఎందుకు కనిపిస్తున్నానో కొలికపూడి సమాధానం చెప్పాలి" అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.గత ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కేటాయింపునకు కేశినేని చిన్ని రూ.5 కోట్లు అడిగారని కొలికపూడి సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తూ, తాను చిన్ని అనుచరులకు డబ్బు ఇచ్చినట్లుగా పేర్కొంటూ దానికి సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తాజాగా తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టారు. ఈ నేపథ్యంలోనే తిరువూరులో ఎంపీ కేశినేని చిన్ని పర్యటనకు ఎమ్మెల్యే కొలికపూడి దూరంగా ఉన్నారు.ఈ పరిణామాలపై స్పందించిన కేశినేని చిన్ని, ఈ వివాదం పార్టీ అధిష్ఠానం దృష్టికి వెళ్లిందని, వారే తగిన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

## బీ అలర్ట్.. పిడుగులతో కూడిన భారీ వర్షాలు..

రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులకు సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీలను క్లియర్ చేసి, వర్షపు నీరు ఎప్పటికప్పుడు పోయేలా చూడాలన్నారు. ఇరిగేషన్ అధికారులు కట్టల వెంబడి ఇసుక బ్యాగ్స్ వంటి సాంకేతిక సాధనాలను అందుబాటులో ఉంచి అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుకోవాలని సూచించారు.వచ్చే వారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున యంత్రాంగం అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పిడుగులతో కూడిన వర్షాల సమయంలో రైతులు పంట పొలాల్లో ఉండవద్దని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటించాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు.

## వికాసానికి, వినాశనానికి మధ్య పోరు.. బీహార్ ఎన్నికల ప్రచారంలో జేపీ నడ్డా

బీహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు , కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. భాగస్వామ్య పక్షాలను అంతంచేసే పరాన్నజీవి పార్టీగా ఆయన కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం) లకు ప్రతీక అని విమర్శించారు.బీహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బీహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని చెప్పారు. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయని విమర్శించారు.

# రోడ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి

తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్యం, ఆర్ అండ్ బీ, విద్యుత్, పోలీస్ మంత్రిత్వ శాఖతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో వెంటనే ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి 10 రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాల్సి ఉంటుందని అన్నారు.ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. నిర్మాణాలపై 24 గంటల పాటు పర్యవేక్షించేలా ఆ అధికారికి పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాల్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వీ శేషాద్రి, శ్రీనివాస్ రాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, పోలీస్ డైరెక్టర్ జనరల్ బీ శివధర్ రెడ్డి, సీనియర్ అధికారులు వికాస్ రాజ్, క్రిస్టియానా చొంగ్తు, ఇలంబర్తీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఇందులో పాల్గొన్నారు.హైదరాబాద్ నగరంలో కొత్తగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి భవన సముదాయాల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వందేళ్ల అవసరాలకు తగినట్లుగా కొత్త ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై బుధవారం ఆయన తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన పనులతో పాటు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్టు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని, అవసరమయ్యే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి ప్రణాళికలో మార్చురీ గది నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. రోడ్డుకు సమీపంలో ఉండేలా మార్పులు చేయాలని సూచించారు. ఆసుపత్రి చుట్టూ ముందుగా రోడ్లు నిర్మించి, స్థానికులకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు కూడా ఇప్పటినుంచే రూపొందించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో వెంటనే సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ ప్రతి పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరిస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణం పర్యవేక్షణకు ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, కార్యదర్శి మాణిక్‌రాజ్, డీజీపీ శివధర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, క్రిస్టినా జెడ్ చోంగ్తూ, ఇలంబర్తి, ముషారఫ్ అలీ ఫరూఖీ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, డీఎంఈ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోంది

రోడ్‌షోలో ఆయన పాల్గొని, ఏపీలోని అపార అవకాశాలను యూఏఈ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు విశేష స్పందన లభించింది. పారిశ్రామికవేత్తలు నిలబడి చప్పట్లతో (స్టాండింగ్ ఓవేషన్) తమ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో మైక్రోసాఫ్ట్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అదే తరహాలో విశాఖపట్నం అభివృద్ధిలో గూగుల్ ప్రధాన పాత్ర పోషించనుంది. గూగుల్ సంస్థ విశాఖలో భారీ ఏఐ డేటా హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. దీంతో విశాఖ భవిష్యత్ సాంకేతికతకు కేంద్రంగా మారనుంది" అని స్పష్టం చేశారు.

అన్ని రంగాల్లోనూ అవకాశాలు

వ్యవసాయం నుంచి టెక్నాలజీ వరకు, గనుల నుంచి అంతరిక్ష సాంకేతికత వరకు, చిప్ తయారీ నుంచి నౌకా నిర్మాణం వరకు రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను ముఖ్యమంత్రి విపులంగా వివరించారు. "ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమైనప్పటికీ, అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. రాయలసీమలో ఉద్యానవన పంటలకు, తీరప్రాంతంలో ఆక్వా కల్చర్‌కు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా పోర్టులు, విమానాశ్రయాలు, రహదారుల వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం" అని ఆయన తెలిపారు.పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని, రాష్ట్రంలో తిరుపతి వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిందని, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

తక్షణమే పరిశ్రమలకు ఆమోదం

రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న విశ్వసనీయత వల్లే పెట్టుబడులు వస్తున్నాయని, అమరావతిలో లైబ్రరీ నిర్మాణం కోసం శోభా గ్రూప్ రూ.100 కోట్లు విరాళం ఇవ్వడమే దీనికి నిదర్శనమని చంద్రబాబు అన్నారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు దుబాయ్ పారిశ్రామికవేత్తలను ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. "మీరు సరైన పారిశ్రామిక ప్రతిపాదనలతో వస్తే, అవగాహన ఒప్పందాలతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు తక్షణమే ఆమోదం తెలుపుతాం. ముందుగా ఏపీకి రండి, ఇక్కడి ప్రభుత్వ విధానాలను, అవకాశాలను పరిశీలించండి, ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి" అని వారికి భరోసా ఇచ్చారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై ఆయన దుబాయ్ నుంచే ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముఖ్యంగా వర్షాల ప్రభావం అధికంగా ఉన్న నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), ఆర్టీజీ అధికారులతో ఆయన ఫోన్‌లో సమీక్షించారు. విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల బాగోగులకే తన ప్రథమ ప్రాధాన్యత అని చాటుతూ, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాలకు అవసరమైన సహాయక బృందాలను వెంటనే పంపాలని, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన చోట రంగంలోకి దించాలని సూచించారు. రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పోలీస్, జలవనరులు, మున్సిపల్, రోడ్లు–భవనాలు, విద్యుత్ శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే గ్రామాల్లోని ప్రజలను గుర్తించి, వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని గట్టిగా సూచించారు.అధికారుల స్పందనను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రికి, ఇప్పటికే దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వారు వివరించారు. కాలువలు, చెరువు గట్లను నిరంతరం పరిశీలించాలని, బలహీనంగా ఉన్న గట్లను ఇసుక బస్తాలతో పటిష్టపరచాలని చంద్రబాబు సూచించారు. వర్షాల అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యగా ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

దుబాయ్ నుంచి అబుదాబికి చంద్రబాబు

మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు తన యూఏఈ పర్యటనలో భాగంగా దుబాయ్ నుంచి అబుదాబికి బయలుదేరారు. ఆయన వెంట మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తన పర్యటనలో భాగంగా అబుదాబిలో జరగనున్న తొమ్మిది కీలక కార్యక్రమాలలో పాల్గొని, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు మొదటి నుంచి ఉన్న అలవాటేనని కామెంట్ చేశారు. మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారని ఆరోపించారు.

# అలర్ట్‌గా ఉండండి.. ప్రజలు ఇబ్బంది పడొద్దు

మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ , పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అన్ని మున్సిపాలిటీల్లో 24 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్ అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్‌లను కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆదేశించారు. అలాగే పోలీసు, వైద్యారోగ్య శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచనలు చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.కాగా.. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలహీనపడింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో దక్షిణ అంతర్గత కర్ణాటక దిశగా కదులుతూ మరింత బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో మోస్తరు వర్షాలు పడనుండగా.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురవనున్నాయ్యారు. తీరం వెంబడి 30-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల్లో ఉండరాదని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ హెచ్చరికలు జారీ చేశారు.శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా సదరంటే ఒక ప్రత్యేకత అని.. యాదవ జాతి దీపావళి సందర్భంగా దున్నలను పూజించే గొప్ప సంస్కృతికి ఈ పండుగ చిహ్నమని పేర్కొన్నారు. దీపావళి అంటేనే మహాలక్ష్మి, లక్ష్మీ దేవతకు పూజిస్తామని.. యాదవులకు లక్ష్మీ అంటే పాలు అని చెప్పారు. మరి ఆ పాలను ఇచ్చినటువంటి పాడి వంటి దున్నలను పూజించేటువంటి గొప్ప సంస్కృతి మన హైదరాబాదుకు మాత్రమే దక్కిందని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సదర్ పండుగను అధికారికంగా జరిపార్ని గుర్తుచేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో ఇక్కడ వేదికను ప్రభుత్వమే వేసి.. దున్నలను తెచ్చిన వారికి వెండి బిళ్లలను ప్రభుత్వం తరపున అందించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ పండుగను అధికారికంగా జరుపుతామని మాటలకే పరిమితమైంది కానీ ఒక రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సదర్ నిర్వహణకు పోయిన సంవత్సరం ఒక రూపాయి ఇవ్వలేదని.. ఈ సంవత్సరం కూడా ఇవ్వలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో యాదవులు మంత్రులుగా ఉన్నారని.. నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పారు. రాజ్యసభ సభ్యులు, శాసన మండలి సభ్యులుగా ఉన్నారని చెప్పారు.

# ఆయన మానసిక ఆరోగ్యంపై అనుమానాలున్నాయి

ఈ వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చారని, ఆయన మానసిక స్థితి సరిగా లేదని సంచలన ఆరోపణలు చేశారు.బాలకృష్ణ వ్యాఖ్యలు, పవన్ కల్యాణ్ మౌనంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "అసెంబ్లీలో మాట్లాడాల్సింది ఏంటి? ఆయన మాట్లాడింది ఏంటి? అదంతా పనికిమాలిన సంభాషణ. బాలకృష్ణ అసెంబ్లీలో తాగి మాట్లాడారు. తాగి వచ్చిన వ్యక్తిని సభలోకి ఎలా అనుమతిస్తారు? అలా మాట్లాడేందుకు అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదు" అని జగన్ తీవ్రంగా విమర్శించారు. అంతటితో ఆగకుండా, "బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో ఆ మాటలతోనే అర్థమవుతోంది. తన సైకలాజికల్ ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలి" అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులను అవమానించారంటూ బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శాసనసభలో చర్చను ప్రారంభించారు. దానిని కొనసాగిస్తూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ... జగన్, మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది.అయితే, బాలకృష్ణ తన ప్రస్తావన తీసుకురావడంపై నటుడు చిరంజీవి అప్పట్లోనే ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో తమకు ఎలాంటి అవమానం జరగలేదని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ తనను ఎంతో గౌరవంగా ఆహ్వానించి మాట్లాడారని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సినిమా వాళ్లను పిలిచి మరీ అవమానించారంటూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చర్చ జరిగిన సంగతి తెలిసిందే. బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ అంశం మొదలుపెట్టగా.. ఆ వెంటనే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దానిని కొనసాగించారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి మీద కాస్త దురుసు వ్యాఖ్య చేశారు. ఇది అటు అభిమానుల మధ్యే కాదు.. ఇటు ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది కూడా. అయితే తాజాగా ఈ ఎపిసోడ్‌పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.అసెంబ్లీలో బాలకృష్ణ కామెంట్లు.. పవన్ కల్యాణ్ మౌనంపై ఓ రిపోర్టర్ వైఎస్ జగన్‌ను స్పందన కోరారు. "అసెంబ్లీలో మాట్లాడాల్సింది ఏంటి? ఆయన మాట్లాడింది ఏంటి?. పనిపాట లేని సంభాషణ చేశారు. బాలకృష్ణ అసెంబ్లీలో తాగి మాట్లాడారు. తాగి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీకి ఎలా అనుమతించారు?. అలా మాట్లాడేందుకు అనుమతించినందుకు స్పీకర్‌కు బుద్ధి లేదు. బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో అక్కడే అర్థమవుతోంది. అలా మాట్లాడినందుకు సైకలాజికల్ ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలి" అని జగన్ అన్నారు. ఇదిలా ఉంటే..శాసనసభలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడిన అంశంపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ తన ప్రస్తావన తీసుకురావడంపై స్పందిస్తూ చిరంజీవి ఆనాడే ఓ ప్రకటన విడుదల చేశారు. సినిమా వాళ్లకు ఎలాంటి అవమానం జరగలేదని, ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను సాదరంగా ఆహ్వానించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.మా దైవాన్ని, ధర్మాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుంటే గోవులను వధించేవారు మంచివారిగా గోరక్షకుడిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లా పోచారం కాల్పుల ఘటన కేసులో పోలీసులు చెప్పిందంతా అబద్ధం అని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ప్రభుత్వమే పోలీసులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న గతంలో యాగాలకు ముందు గోవులకు పూజ చేసిన కేసీఆర్ గోవధను మాత్రం అమలు చేయలేదని అందుకే కేసీఆర్ కు పాపం తగిలి ఫామ్ హౌస్ లో పడ్డారని అదే బాటలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అంతకంటే హీనమైన గతి పడుతుందని హెచ్చరించారు. కాల్పుల్లో గాయపడిన సోనూసింగ్?ను ఇవాళ సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల శంకర్, పార్టీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

# మోదీ అందుకే కౌలాలంపూర్ వెళ్లడం లేదు

ఆసియాన్ సమ్మిట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొంటారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడిన సందర్భంగా మోదీ ఈ విషయాన్ని తెలియజేశారు. ఆసియాన్–భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తాము ఎదురు చూస్తున్నామని మోదీ తన ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆసియాన్ భాగస్వామి దేశాల నాయకులను సమావేశాలకు హాజరు కావాలని మలేషియా ఆహ్వానించింది. ఇందుకోసం ట్రంప్ అక్టోబర్ 26న రెండు రోజుల పర్యటన కోసం కౌలాలంపూర్‌కు వెళ్లనున్నారు.ఇదిలా ఉండగా, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో చిక్కుకోవడం ప్రధాని మోదీకి ఇష్టం లేకపోవడంవల్లే, కౌలాలంపూర్ వెళ్లడ లేదని విమర్శిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'చాలా రోజులుగా ఈ సదస్సుకు మోదీ వెళ్తారా.. లేదా అనేదాని గురించి ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది. అంటే, ప్రపంచ నాయకులను ఆలింగనం చేసుకొని ఫొటో తీసుకోవడంతో పాటు, తనని తాను విశ్వగురువుగా చాటుకొనే అవకాశాన్ని మోదీ కోల్పోయారు. మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అక్కడ ఉండటమే. కొన్ని వారాల క్రితం ఈజిప్టులో జరిగిన గాజా శాంతి సమావేశానికి కూడా మన ప్రధాని హాజరుకాలేదు.' అంటూ జైరాం విమర్శలు గుప్పించారు.ఇలా ఉండగా, మలేసియాలో ఈనెల 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరుగనుంది. దీనికి ట్రంప్‌తో సహా ప్రపంచ నాయకులు హాజరుకానున్నారు. ఇందులో మోదీ వర్చువల్‌గా పాల్గొబోతున్నారు. విదేశాంగ మంత్రి జై శంకర్ మలేసియాలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.

# రేపు భారత్ బంద్‌కు పిలుపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రేపు భారత్ బంద్‌కు పిలుపు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ రేపు (శుక్రవారం) భారత్ బంద్‌కు పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈ నెల 23 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మావోయిస్టు పార్టీ ఆ లేఖలో పేర్కొంది. ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది....

# 2,570 పోస్టులకు షార్ట్ నోటిఫికేషన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** 2,570 ఇంజినీరింగ్ పోస్టులకు షార్ట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. డిప్లొమా, బీటెక్ అర్హతగల అభ్యర్థులు ఈనెల 31 నుంచి నవంబర్ 30 వరకు అప్లై చేసుకోవచ్చు. వయసు 18 నుంచి 33ఏళ్ల మధ్య ఉండాలి. రాత పరీక్ష(సి బి టిబి1, సి బి టిబి 2), సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఈ నెల 31న రిలీజ్ కానుంది. https://www.rrbapply.gov.in..

# మావోయిస్టు బంద్ నేపథ్యంలో వాహన తనిఖీలు

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ మావోయిస్టులు ఈనెల 24న జరప తలపెట్టిన బంద్ నేపథ్యంలో కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. గురువారం పోలీస్ స్టేషన్ సమీపంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ మంప ఎస్సై శంకర్రావు సమక్షంలో ఈ వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ వాహన తనిఖీల్లో భాగంగా అనుమానత వ్యక్తులను ప్రశ్నించి విడిచిపెట్టారు. వాహనదారులు యొక్క అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు మావోయిస్టు చేపట్టే బంద్ నేపథ్యంలో అనుమానం కలిగిన వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ వాహన తనిఖీల్లో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా పాఠశాల అనాథ విద్యార్థినులకు నగదు డిపాజిట్ చేసిన స్టేట్ బ్యాంకు వారు



**త్రిపురాంతకం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం (ఎస్ బి ఐ) స్టేట్ బ్యాంకు వారు త్రిపురాంతకంలో వారి శాఖ నిర్మించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో కస్తూర్బా గాంధీ త్రిపురాంతకం విద్యాలయంలో చదువుతున్నటువంటి అనాథ విద్యార్థినులైన మానస బాయ్ కావేరి బాయ్ అనువారికి ఒక్కో విద్యార్థినికి 25000 వేలు చొప్పున ఇద్దరు విద్యార్థినులకు బ్యాంకు సిబ్బంది తరపున వారి వేరువేరు ఖాతాలో 25000రూపాయల చొప్పున జమ చేయడం జరిగింది ఆ యొక్క నగదు ఆయా విద్యార్థినులకు 10 సంవత్సరాల తర్వాత ఆ నగదును తీసుకునే వెసులుబాటు ఉందని బ్యాంకు వారు తెలిపినట్లు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారుఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తేలుకుట్ల రాజశేఖర్ రెడ్డి తోపాటు తులసి మల్లికార్జున నాయక్ పాఠశాల ప్రిన్సిపల్ పి. వసుమతి తో పాటు కస్తూర్బా గాంధీపాఠశాల సిబ్బంది మరియు త్రిపురాంతకం స్టేట్ బ్యాంకు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పిల్లలమర్రి యువకుల రక్తదానం



**సూర్యాపేట, అక్టోబర్ 23,(అఖండ బూమి న్యూస్):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన దాసరి మల్లమ్మ, అశ్వినిలు అనారోగ్యంతో వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం ఏ పాజిటీవ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఆరుగురు పిల్లలమర్రి యువకులు రక్తదానం చేశారు. గ్రామానికి చెందిన వల్లాల శ్రీకాంత్, రోహిత్ నారాయణ, పోలెబోయిన వెంకటేష్, కునుకుంట్ల మురళి, దాసరి వెంకటేష్, బోడ రాకేష్‌లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# ఆడ కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన క్యామ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని నాగన్ పల్లి గ్రామానికి చెందిన దేవరకొండ వాణి సత్యనారాయణల కుమార్తె స్ఫూర్తి వివాహం సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నవవధువు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నష్టపోయిన మహిళా రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం....



**బూర్గంపాడు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** గత రెండు నెలల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సింగారం గ్రామానికి చెందిన తాటి కాసులమ్మ పట్టా భూమిలో వేసిన పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు తొలగించి, కాసులమ్మకు తీరని నష్టం చేశారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. కాసులమ్మ పంటను తొలగించిన ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు భద్రాచలం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పాసుబుక్కు, తహసిల్దార్ అందజేసిన నివేదికను ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమిలో ఫారెస్ట్ అధికారులు విచక్షణారహితంగా పంటలు ధ్వంసం చేయడం సమంజసం కాదని అన్నారు. బూర్గంపాడు ఎస్సై ప్రసాద్ ఫారెస్ట్ అధికారులపై కేసులు పెట్టొద్దు అని, కేసులను అడ్డుకున్నారని ఆరోపించారు. కాసులమ్మ పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని, నష్టపరిహారం చెల్లించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# నేడు ఐక్య రాజ్య సమితి దినోత్సవం ప్రపంచ శాంతి స్వప్నం సుదూరమేనా..?







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఐక్యరాజ సమితి దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 24 ప్రపంచదేశాలు ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరుపుకుంటాయి. 1945లో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత భవిష్యత్తులో మరోసారి యుద్ధం జరగకూడదు. అన్న సంకల్పంతో ఏర్పడిన ఏ వేదిక మానవ జాతి కోసం ఆశా కరణంగా నిలిచింది. ఐక్య రాజ్యసమితి ముఖ్య ఉద్దేశం ప్రపంచ శాంతి భద్రత దేశాల మధ్య పరస్పర సహకారం ఏడాదులు గడిచే కొద్దీ ఇది అనేక విజయాలను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా దరిద్ర నిర్మూలన, విద్య, ఆరోగ్యం, మానవ హక్కులు, వాతావరణ పరిరక్షణ వంటి అంశాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ యూనిసెఫ్,యునెస్కోవంటిసంస్థలు చేసిన కృషి అభినందనీయం అలాగే వివిధ ప్రాంతాల్లో శాంతి దళాలను పంపి అనేక ప్రాణాలను రక్షించింది. చిన్న దేశాలకు పెద్ద దేశాల సరసన మాటచెప్పే వేదిక కూడా ఇది పనిచేస్తుంది. అయితే మరోవైపు వాస్తవం అంత మంచిది కాదు. నేటి ప్రపంచంలో ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ పాలిస్తాన సుడాన్ సిరియా వంటిసంఘర్షణలు పాకిస్తాన్ భారత్ ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ మధ్య ఘర్షణలను ఐక్యరాజ్యసమితి పూర్తిస్థాయిలో నిర్మూలించలేదు. దీనికి ప్రధానమైన కారణం ఐక్యరాజ్యసమితి లోని భద్రతామండలి లోని విటో అధికారం గల ఐదు దేశాలు తమ స్వార్ధ రాజకీయాలకోసం ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాలను కూడా తమ అనుకూల దేశానికి అనుకూలంగా విటో చేస్తున్నాయి. భారత్ బ్రెజిల్ బెల్జియం వంటి దేశాలకు, ఆసియా ఆఫ్రికా ఖండాల్లోని దేశాలకు ఈ అధికారం ఇంకా విస్తృత పరచలేదు. భారతదేశం ఈ దిశగా విశ్వప్రయత్నం చేస్తూనే ఉంది. శాంతి కేవలం తీర్మానాలతో మాత్రమే రాదు అది నిజమైన మానవతా దృక్పథంతో మాత్రమే సాధ్యమవుతుంది. ఐక్యరాజ్యసమితి లక్ష్యాన్ని చేరాలంటే రాజకీయ ప్రభావాలపై గెలిచే ఉసమన్యాయం,సౌరార్థం సహకారాన్ని ముందుకు తేవాలి. అగ్ర రాజ్యాల ఆధిపత్యాన్ని తగ్గించ దానికి మూడో ప్రపంచ రాజ్యాలు తమ రాజకీయ స్వార్థాలను విడి మరింత ఐక్యం అవ్వాలి.అగ్రరాజ్యాలు తమ ఆయుధాలను వర్తమానదేశాలకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నాయి. చాలా దేశాలు తమస్థూల జాతీయోత్పత్తి లో రక్షణ కోసం ఖర్చు పెడుతున్నాయి. దీనితో విద్య ,ఆరోగ్యం ,ఆహారం అందించలేక పోతున్నాయి. ప్రపంచ శాంతి కల ఇప్పటికి సహకారం అవ్వకపోయినా దాన్ని సాధించాలని ప్రయత్నం ఆగక పోవడం ఐక్య రాజ్యసమితి ఒక పెద్ద బలం. యుద్ధం గెలిచే బలం కాదు. శాంతి కాపాడే ధైర్యమే నిజమైన శక్తి గ్రహించ వలసి నటువంటి అంశం. ఇదిసార్వభౌమాధికార సంస్థ కాదు. సలహా పూర్వక సంస్థ మాత్రమే ఆర్థిక వనరులు సమకూర్చేవి సభ్య రాజ్యాలు మాత్రమే , సొంత సైనిక బలగాలు కూడా ఉండవు. విశ్వ మానవ సౌభ్రతృత్వభావం పెరగాలి. యుద్ధాలు చేసిన ఏదేశం బాగుపడ్డ దాఖలు లేవు.

# కార్తీకమాసంలో దీపదానం చేస్తే కలిగే లాభాలు

లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసంలో పత్తిని చక్కగా తీసుకొని వత్తి చేసి వరి పిండితో గానీ, గోధుమ పిండితో గానీ చేసిన ప్రమిదలో నెయ్యి పోసి దీపం వెలిగించి ఆదీపాన్ని పురోహితునికి దానంచెయ్యాలి. ఇదేవిధంగా నెలంతా దానం ఇచ్చి నెలాఖరున వెండిప్రమిదలో బంగారపు రంగుతో అంటే. పసుపును పూసిన వత్తితో దీపం వెలిగించి దానిని బ్రాహ్మణునికి దానం చేయండి. ఆపై బ్రాహ్మణునికి అన్నదానం కూడా చేయండి. దీపాన్ని దానం చేసేటప్పుడు సర్వజ్ఞాన ప్రదం దీపం సర్వసంపత్సు ఖావహం దీపదానం ప్రదాస్వామి శాంతిరస్తు సదామమ"అనే మంత్రాన్ని మనస్సులో ధ్యానించి దానం చేయాలి. ఇలా స్త్రీలుగాని, పురుషులు గానీ దీపదానం చేస్తే విద్య, దీర్ఘాయువు, అష్టైశ్వర్యాలు, స్వర్గ ప్రాప్తి లభిస్తుంది. కార్తీకమాసంలో దీపదానం చేస్తే తెలిసి గానీ, తెలియకగానీ చేసిన పాపాలు తొలగిపోతాయి. దీపదానం మహిమను గురించి వివరించే కథ: పూర్వం ద్రవిడ దేశంలో పరమలో భిగా ఓ స్త్రీ జీవించేది. తమకంటూ ఎవ్వరూ లేని స్థితిలో ఉన్న ఆమహిళ బిచ్చ మెత్తుకుంటూ. తనకని వంట చేసుకోక ఇతరుల ఇళ్లల్లో తింటూ బతికేది. అంతే కాకుండా ఎవరికీ దానధర్మాలు చేయదు.ప్రతి పైసాను కూడబెట్టుకునేది. పుణ్యక్షేత్రాలకు వెళ్లేది కాద పరమలోభి.శుచి శుభ్రతలేకుండాజీవితాన్నిగడుపుతూ ఏదో ఒక మార్గంలో వెళ్తున్న ఆమెకు ఓరోజు ఉత్తముడైన బ్రాహ్మణుడు ఉపదేశం చేస్తాడు. ఆ ఉపదేశం మేరకు కార్తీక మాసం పూర్తిగా చల్లటి నీటితో స్నానంచేసి దీపదానం చేసింది. కొద్ది రోజుల తర్వాత ఆమె ఆరోగ్యం క్షీణించి మరణించింది. అయితే ఇతరులకు దానం, పుణ్యక్షేత్రాల సందర్శన చేయని ఆమెకు దీపదానం చేయడం ద్వారా స్వర్గప్రాప్తి లభించింది. ఈ కథను వసిష్ఠుడు జనక మహారాజుకు మోక్షమార్గాలను ఉపదేశించే సమయంలో పేర్కొన్నట్లు పురాణాలు చెబుతున్నాయి.

# కీ:శే:గొల్లపల్లి గంగాధర ప్రతాప్ 20వ వర్ధంతి





**యానాం, అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి రాష్ట్ర బి.జె.పి మాజీ ఉపాధ్యక్షులు కీ:శే: గొల్లపల్లి గంగాధర ప్రతాప్ 20వ వర్ధంతి సంతాపస్మరణ సభ సందర్భంగా యానాం చిన్నా సెంటర్లో గొల్లపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు- నాయకులు-కార్యకర్తలు ఈ సందర్భంగా గొల్లపల్లి గంగాధర్ ప్రతాప్ ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ యానాం నియోజవర్గంలోని బడుగు-బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడానికి 1992లో ఒక సామాన్య వ్యక్తిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించారని గుర్తుచేశారు. 1996లో వచ్చిన తుఫాను యానాం నియోజకవర్గ ప్రజలకు చేదు జ్ఞాపకాలను మిగిల్చిన రోజున,తుఫానులో నిరాశ్రయులైన యానాం ప్రజలకు నేనున్నానంటూ ఆపన హస్తాన్ని అందించిన మహోన్నత వ్యక్తి బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి గొల్లపల్లి అని,యానాం ప్రజల సంక్షేమం కొరకు జీవించి ఉన్నంతకాలం 2005 వరకూ యానాం ప్రజలకు సేవచేసి, యానాం ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా అందని శిఖరంలా ఎదిగిన అసాధారణ ప్రతిభాశాలి యానాం ప్రజల ముద్దుబిడ్డ గొల్లపల్లి గంగాధర్ ప్రతాప్ అని గొల్లపల్లి గంగాధర ప్రతాప్ 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రజలకు- అభిమానులకు- కుటుంబ సభ్యులకు భౌతికంగా దూరమై నేటికి 20 సంవత్సరాలు గడచినా గొల్లపల్లి ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ప్రతీసంవత్సరం గొల్లపల్లి జయంతి- వర్ధంతులను క్రమం తప్పకుండా గొల్లపల్లి వీరాభిమాని మండపాక సత్తిబాబు ఆధ్వర్యంలో జరుపుకుంటూ వస్తున్నారని ఈరోజు బుధవారం గొల్లపల్లి గంగాధర్ 20వ వర్ధంతి సందర్భంగా యానం కె-జంక్షన్‌లో గొల్లపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని పలువురు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు గొల్లపల్లి అభిమానులు మండపాక సత్తిబాబు, మోటూరి రాజ్ కుమార్, మల్లిపూడి గంగాధర్, బి.జె.పి పుదుచ్చేరి స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇంటెలెక్చువల్ మెంబర్ దంగుడు బియ్యం సత్యనారాయణ, బి.జె.పి యానాం మండల ట్రెజరర్ కాకి నాగేశ్వరావు,ఓదూరి శ్రీను,బలబద్రుని వాసు, వేగేశ్న మనోజ్,పామర్తి వెంకటేశ్వరరావు, రఘు,కామన లక్ష్మీనారాయణ, తాడిచర్ల సూర్యప్రకాశరావు, తాడిచర్ల లక్ష్మణరావు, సంగాడి వీరబాబు, చింతా సత్తిబాబు కర్నాసుల శేఖర్, ఇండిగుల అప్పారావు, తిక్కిరెడ్డి సత్యానందం తాజుద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు .

# ఉదయం కాలినడక ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్....







**తుర్కపల్లి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** ఉదయం కాలినక ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా, పల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామంలోని మౌలిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టి, తమ సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టకుండా గ్రామాన్ని అన్ని రంగాలలో వెనకబాటుతనానికి గురి చేశారని ఆరోపించారు. గతంలో పేదలందరికీ అధునాతన గృహాలు నిర్మించేందుకు పురాతన నివాసాలను తొలగించి, ప్రజలను వీధిపాలు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ముందు ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలలోనే ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం కోసం అడుగులు వేస్తూ, అభివృద్ధి పొలాలను ప్రజలకు అందించిన ఘనత సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# అల్లుడు కోసం ముఖ్యమంత్రి, కుమారుడి కోసం మంత్రి ల ఆరాటం




**హైదరాబాద్ అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** 500 కోట్ల రూపాయల లిక్కర్ పోలో గ్రామ్ టెండర్ల కోసం సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తన కుమారుడి కోసం ఆరాటపడడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వీరి మధ్యలో ఐపిఎస్ అధికారి సయ్యద్ రిజ్వి బలి అయ్యారని ప్రజలు అనుకుంటున్నారు. మూడు సంవత్సరాల పదవీకాలం ఉండగానే వీఆర్ఎస్ తీసుకొని వెళ్ళిపోయినా ఐపీఎస్ అధికారి రిజ్వి. లిక్కర్ బాటిల్స్ మీద 500 కోట్ల హోలోగ్రామ్ టెండర్ తన అల్లుడికి కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన కుమారుడికి కావాలని మంత్రి జూపల్లి పోటీ పడడం గమనార్హాం. ముఖ్యమంత్రి, మంత్రి కొట్లాటలో మనస్థాపకు చెందిన ఐపిఎస్ అధికారి రిజ్వీ టిఆర్ఎస్ తీసుకొని వెళ్ళిపోయారు. తన మాట వినకుండా టిఆర్ఎస్ ఎలా ఇస్తారు అంటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి జూపల్లి కృష్ణారావు లేఖ రాయడం చర్చనీయాంశం. జూపల్లి మాటను పక్కనపెట్టి ఐపీఎస్ అధికారి సయ్యద్ రిజ్వి కి టిఆర్ఎస్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇటీవల మంత్రులు కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్యన జరిగిన రాద్ధాంతం మరువక ముందే మరో సంఘటన జరగడం దేనికి సంకేతము అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.....

# ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీలు కలిగి ఉండాలి

ఆర్బిఐ జిఎం రాజేష్ కుమార్ మహన...

**శంఖవరం, అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం రాజేష్ కుమార్ మహన తెలిపారు. మండలంలోని దుర్గాడ,చందుర్తి గ్రామాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష శాచు రేషన్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్బిఐ జిఎం రాజేష్ కుమార్ మహన, ఎల్ డి ఓ రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ పద్ధతులు మరియు రీ-%ఖ్జ% ప్రాముఖ్యతపై వివరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలను సమయానికి రీ-%ఖ్జ% చేయించుకోవాలని, తద్వారా లావాదేవీలలో ఎటువంటి అంతరాయం లేకుండా సులభంగా సేవలు పొందవచ్చని సూచించారు.సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (%ూవీజీజీ-డీ%), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (%ూమీడీ%), అటల్ పెన్షన్ యోజన (%ూూ%) గురించి వివరించబడింది. గ్రామ ప్రజలు ఈ పథకాలపై ప్రశ్నలు అడగగా, అధికారులు వాటి ప్రయోజనాలను, చేరిక విధానాన్ని వివరించారు. %ఖ్జ% సౌకర్యం కోసం గ్రామానికి సమీపంలో ఉన్న బ్యాంక్ కరస్పాండెంట్ (%దీజ%) పాయింట్లలో కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీంతో గ్రామస్థులకు సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చని వివరించారు. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ షేక్ దాదా, బి రత్నరాజు, ఇర్ఫాన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత కేవలం వ్యక్తిగత ప్రయోజనానికి మాత్రమే కాకుండా, కుటుంబం మరియు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలియజేసి, అందరూ డిజిటల్ బ్యాంకింగ్, భద్రతా చర్యలు మరియు ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ ఎం ప్రసాద్ రావు, చెందుర్తి ఎస్ బి ఐ ఎఫ్ ఐ అలీషా, దుర్గాడ బి ఓ ఐ మేనేజర్ సి హెచ్ విజయ్, ఎస్ ఎస్ టి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి సుమంత్, వి ఓ ఏ లు, గ్రామస్థాయిలోని స్వయంసహాయక సంఘాల మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# సమస్యలపై స్పందించిన సి సి ఎఫ్

# చలపతి కలిసిన గౌరవ అధ్యక్షుడు వై ఆశీర్వాదం



**మంగళగిరి, శ్రీశైలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరి.లో అటవీ శాఖ. సి సి ఎఫ్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ డైరెక్టరు.సిసిఎఫ్ చలపతి. కి కొమరం భీమ్ ఆదివాసి చెంచుగిరిజన సంక్షేమసంఘంగౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం సి సి ఎఫ్ తో మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మన రాష్ట్ర మేకాకుండాఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు వాహనాల ద్వారా ఆత్మకూరు నల్లమల్ల ఘాట్ రోడ్డు నుండి దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డు పై ప్రయాణం చేస్తుంటారు కనుక ఈ రోడ్లు తగినంత విస్తీర్ణం లేకపోవడంతో భారీగా యాక్సిడెంట్లు మరియు వాహనాల నష్టం జరుగుతోంది రోడ్డు విస్తరణ చేసేందుకుతమరుఅనుమతులు ఇప్పించాలని,అదేవిధంగా దోర్నాల శ్రీశైలం శిఖరం చెక్ పోస్టులుఉదయం 6గంబీఐదుగంబీలకురాత్రి 9:00 నుండి10:00 పెంచాలిభక్తులుఇబ్బందులదృష్టిఉంచుకొని, మనరాష్ట్రంఅమరావతిరాజధానికావడంతో వైద్యం కోసం శ్రీశైలం, సుండిపెంట,లింగాలగట్టు ,ఈ ప్రాంతంలో నివసించేవారునిరంతరం ఈ రోడ్డు మార్గాన అవసరాల నిమిత్తం ప్రయాణిస్తు ఉంటారు అంతేకాకుండా శ్రీశైలం వచ్చే.భక్తులఇబ్బందులనుదృష్టిలోపెట్టుకొని విషయాన్ని పెద్ద మనసుతో ఆలోచన చేయాలని.అదేవిధంగాశ్రీశైలంనియోజకవర్గం పరిధి లో ఉన్న నల్లమల్ల అడవుల్లో పెచ్చేరు చెంచు గిరిజన గూడెంలో దాదాపు 180, కుటుంబాల వారు నివాసంఉంటున్నారు. వారికి తాత్కాలిక రేకులషెడ్డులువెసుకునేందుకుఅనుమతులు ఇవ్వాలని అదే విధముగా.శ్రీశైలం పరిధిలో మాణిక్యేశ్వరి మాతగిరిజనగూడెంలో30 కుటుంబాల వారు, గత 42 సంబీ లుగా ఇక్కడ నివాసం. మూడుసార్లు అడవి హక్కుల చట్టం కింద గ్రామ కమిటీ తీర్మానం చేశారు కనుక పట్టాలు ఇచ్చారు కానీ మాణిక్యేశ్వరి మాత గూడానికి ఇంటి పట్టాలుమంజూరుఇవ్వలేదు తమరు పెద్ద మనసుచేసుకొని వారికి అడివి హక్కుల చట్టం కింద ఇంటి పట్టాలు ఇచ్చేందుకు అనుమతులు ఇవ్వాలి సింగల్ ఫేస్ కరెంటు శిఖరం నుండి చిన్నారులకు సింగిల్ ఫేస్ ఇవ్వాలని. ఇష్టకామేశ్వరిదేవాలయానికి సింగల్ ఫేస్ కరెంటు,రోడ్డు బోరు,అనుమతులు ఇవ్వాలని వేలాదిగా భక్తులు ఇష్టకామేశ్వరి దేవాలయానికి వస్తూ ఉంటారని భక్తుల అవసరాల విద్యుత్ సమస్యనుపరిష్కరించాలని. ఆయన కోరగా స్పందించిన ఆయన ఈసమస్యలు పరిష్కరింపబడెలా చూస్తానని అధికారులతో మాట్లాడుతానని ఆయన తెలిపారు అని ఆయనను కలిసిన వారిలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం దాసరి వీరయ్య చెవుల మల్లికార్జున. దాసరి చిన్న గురవయ్య.తదితరులు పాల్గొన్నారు

# శక్తి యాప్ ను,బాలికలు, స్త్రీలు, తమ మొబైల్స్ లో కచ్చితంగా డౌన్లోడ్ చేసుకోవాలి

సాంఘిక సంక్షేమ హాస్టల్స్ అప్రమత్తంగా ఉండాలి,
హాస్టల్ నుండి బాలికలు బయటకు వెళ్ళినప్పుడు
తప్పనిసరిగా (గార్డెన్) తో పంపించాలి,
సంబంధిత హాస్టల్ వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలి,
రాజమహేంద్రవరం లో నడపబడుతున్న
లాడ్జిల ఓనర్స్ కు, హెచ్చరిక
అసంఘటిత కార్యకలాపాలు నిర్వహిస్తే
ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు,
సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ,సిసి ఫుటేజ్ పర్యవేక్షణలో
నడపబడాలి,
సౌత్ జోన్ డి.ఎస్.పి. శ్రీమతి ఎస్. భవ్య కిషోర్
రాజమహేంద్రవరంబి అఖండ భూమిబి
స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్
ప్రాంగణంలో ఈరోజు విలేకరుల సమావేశం ఏర్పాటు
చేయడం జరిగింది, సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్, టూ
టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్
శ్రీ పి. శివ గణేష్ పాల్గొన్నారు,




**అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఫోక్సో యాక్ట్ గా రెండవ పట్టణ పోలీసు స్టేషన్, రాజమహేంద్రవరం నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటము జరిగినది. రాజమండ్రిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో ఉంటున్న ఓ మైనర్ విద్యార్థి దీపావళి సామాన్లు కొనడానికి బయటకు వెళ్ళగా, ఆ బాలికకు ముందుగా పరిచయం ఉన్న పాము అజయ్ అనే వ్యక్తి మరియు అతని స్నేహితుడు అక్కడికి వచ్చి, భాదితురాలితో మాట్లాడి, వారు కుడా దీపావళి సామాన్లు కొనటానికి వెళ్తున్నట్లు మాయమాటలు చెప్పి మోటరు సైకిల్ పై ఎక్కించుకుని, ఆమెను ఆల్కాట్ గార్డెన్స్, రాజమహెంద్రవరం, రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ గురు రెసిడెన్సి (లాడ్జి) కి తీసుకెళ్లి, వారిలో ఒక వ్యక్తి లాడ్జి క్రింద ఉండగా, రెండవ వ్యక్తి అయిన అజయ్ లాడ్జి రూంలోకి తీసుకెళ్లి ఆ మైనర్ బాలిక పై అత్యాచారం చేసి, అనంతరం ఆ బాధితురాలిని ఆమె యొక్క వసతి గృహము వద్ద వదిలి వెళ్ళినట్లు, ఆ భాదితురాలి ప్రవర్తన గమనించిన వసతి గృహ నిర్వాహకురాలు, జరిగిన విషయమును తెలుసుకుని వారి తల్లిదండ్రులకు సమాచారము ఇచ్చి, వారు కూడా వచ్చి విషయమును భాదితురాలిని అడిగి తెలుసుకున్న తర్వాత పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు 137(2),65(1) ఆర్ బై డబ్ల్యు3(5) బి ఎం ఎస్ మరియు సెక్షన్ 3(ఏ) ఆర్ బై డబ్ల్యు 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ గా గా , రెండవ పట్టణ పోలీసు స్టేషన్, రాజమహేంద్రవరం నందు ఇన్స్పెక్టర్ శ్రీ పి. శివ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటము జరిగినది. తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి.నరసింహ కిశోర్ ఐ.పి.ఎస్ , వారి ఉత్తర్వుల మేరకు సౌత్ జోన్ డి.ఎస్.పి శ్రీమతి ఎస్ . భవ్య కిషోర్ గారి సారధ్యం లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి . శివ గణేష్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ టి ఎన్ వి ఎస్ టి. ఎన్. వి. ఎస్. స్యాం సుందర్ వారి సిబ్బంది సహాయముతో ఈ కేసులో ముద్దాయిలు అయిన ఏ1) పాము అజయ్ . సన్నాఫ్ ప్రసాద్, ఏ/22 ఏజ్, సి/యస్.సి.-మాల, అంబేద్కర్ కాలనీ, జొన్నాడ, ఆలమూరు మండలం. ఏ2) కాగితపల్లి సత్య స్వామి, సన్నాఫ్ రామకృష్ణ, ఏ/21 ఏజ్ సి/నాయి బ్రాహ్మణ, రావులపాడు గ్రామము, రాజమహేంద్రవరం, రైల్వే పార్సిల్ ఆఫీసు ఎదురుగా అనుమానాస్పదముగా తిరుగుతుండగా అరెస్ట్ చేసినారు మరియు గౌరవ 5వ ఎఫ్ఎం కోర్ట్ నందు హాజరు పరిచారు, సదురు కేసులో ముద్దాయిలను కేసు నమోదు చేసిన 24 గంటల లోపు ప్రతిభ కనబరిచి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న శ్రీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. శివ గణేష్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ %ు.చీ.ఎ.వా%. టి ఎన్ వి ఎస్ శ్యాం సుందర్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన హెచ్ సి 1790 %దీ.వీ.ఎ.ు%. బి ఎం వివిభానుమూర్తి, పి సి 1357 ఎస్.కె. రబ్బాని, పిసి 1363 %ూ%. మహేష్ కుమార్, పి సి 1358 యు.నాగబాబు, పి సి 1079 కె. బాల సుబ్రహ్మణ్యంలను తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి.నరసింహ కిశోర్ ఐ.పి.ఎస్. అభినందించినారు. ఈ కేసు నమోదు అయిన వెంటనే పట్టణములో ఉన్న అన్ని బాలికల వసతి గృహముల నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వమని సంభందిత అధికారులకు తెలియచేయటము జరిగినది. లాడ్జి ఓనర్ లు అందరికి మైనర్ బాలురు, బాలికలకు రూములు ఇవ్వవద్దని హెచ్చరించుట జరిగినది. మరియు సదరు లాడ్జి మీద తగు చర్యలు తీసుకోవలసిందిగా సంభందిత అధికారులకు తెలియచేయటమైనది.

# స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో ఉద్యోగాల కల్పన

నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా కోటవుట్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళా లో నాతవరం మండలం నుండి 18 మంది అభ్యర్థులు పాల్గొన్నారు వారిలో 13 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలకు బెంగళూరులోని టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో హాస్టల్ మరియు భోజన వసతి తో కూడిన ఉద్యోగాలకు ఎంపికయ్యారు నాతవరం మండలం ఏజెన్సీ ప్రాంతమైన సరుగుడు సుందరకోట మాసంపల్లి గ్రామాల నుండి ఏడుగురు అభ్యర్థులు పాల్గొనగా వారిలో నలుగురు తిరుపతి శ్రీ సిటీ లోని ఎన్ఎస్ ఇన్స్టిట్యూట్మెంట్ కంపెనీలో ఉద్యోగాలు పొందారు ఒకరికి రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీలో ఉద్యోగ అవకాసం వచ్చింది మిగతా వారికి నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియు డి మార్ట్ సంస్థల్లో టెక్నికల్ విభాగాల్లో ఉద్యోగాలు లభించాయి ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళా గురించి గ్రామస్థాయిలో సమాచారం అందించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చేసినందుకు గ్రామ పెద్దల కు సెక్రటరీలకు మరియు జి ఎం ఎస్ కె లకు పోలీసులు ధన్యవాదాలు తెలియజేశారు ప్రస్తుతం ప్రతి కంపెనీ హెచ్ఆర్ మేనేజ్మెంట్ వారు ఉద్యోగ నియామక ప్రక్రియలో క్యారెక్టర్ సర్టిఫికెట్ ను తప్పనిసరిగా కోరుచున్నందున యువత ఎవరైనా గొడవలలో పాల్గొని కేసులు నమోదు అయి ఉంటే వారికి ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు అందువలన యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని కోరారు

# పాముకాటుతో గిరిజనుడు మృతి.

**జి.మాడుగుల అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గెమ్మెలి పంచాయతీ పెదబయలు గ్రామంలో గురువారం పాముకాటుకు గురై మర్రి భాస్కర్ రావుకు పాటు కాటు వేయడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఈయనకు ఆసుపత్రికి తరలించే నాటికి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతిని భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు

# భారత్ బంద్ తో పోలీసుల తనిఖీలు



**జి.మాడుగుల, అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మావోయిస్టులు పిలుపునిచిన భారత్ బంద్ నేపధ్యంలో మండలంలోని పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించి విడిచి పెట్టారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి విడిచి పెట్టారు. అనుమానితులను ప్రశ్నించి విడిచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సి ఐ శ్రీనివాస్ రావు, ఎస్సై షణ్ముఖరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందుధ్యాన సాధన కార్యక్రమం






**శ్రీశైలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్-ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.హార్ట్ ఫుల్ నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ రిటైర్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వై. రోప్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ అండ్ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు 30 నిమిషాల పాటు ధ్యానం చేయడం జరిగింది. కార్యక్రమం రేపు మరియు ఎల్లుండి కూడా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి హుస్సేన్ భాష మాట్లాడుతూ మనసు సమతుల్యంగా ఉండాలి అంటే ప్రతిరోజు ధ్యానము జపము వంటివి సాధన చేయడం ద్వారా మనసు శుభ్రపడుతుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం బుచ్చయ్య మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన భౌతిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడి విద్యార్థినీ విద్యార్థులు చదువులపై ఏకాగ్రత సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం. పద్మ, డాక్టర్ కె. రాజన్న, ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి ఎస్.పూర్ణేశ్వరరెడ్డి,టి. ఇందిరా ప్రియదర్శిని,డాక్టర్ వై.కిరణకుమారు షాహిదా,మీనాక్షి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగిందిఅని.డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి హుస్సేన్ భాష తెలిపారు,,,

## శ్రీశైల మల్లన్న దేవస్థానం లోహుండీల

# లెక్కింపుదేవస్థానానికి భారీ ఆదాయం





**శ్రీశైలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలో,23.10.2025,న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,08,69,958/- నగదు రాబడిగా లభించింది. ఇందులో హుండీల ద్వారా రూ. 3,97,30,582,/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీల ద్వారా రూ. 11,39,376 /-లు మొత్తం వెరసి రూ 4,08,69,958/- లు లభించాయి. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో .18.09.2025 నుండి 22.10.2025 వరకు. సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు , 27.06.2025 నుండి 22.10.2025 వరకు ,సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 639 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 480 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 363 .యుఎస్ఏ డాలర్లు, 30 యు.ఏ.ఈ దిర్హమ్స్ 1, కువైట్ దినార్, 5 , సౌదిరియాల్స్ 1 కత్తార్ రియాల్స్, 62- సింగపూర్ డాలర్లు, 40 .కెనడియన్ డాలర్లు , 20 . ఇంగ్లాడ్ పౌండ్స్ 27. మలేషియా రింగిట్స్ , 200 . ఓమన్ బైసా, 6,20,000 %-% కొరియా ఓన్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు...

# శంఖవరంలో 24న అయ్యప్ప స్వామి 34వ లక్ష బిల్వార్చన పూజ


శ్రీ అయ్యప్ప స్వామి 34వ లక్ష బిల్వార్చన
ఆహ్వానపత్రిక
లక్ష బిల్వార్చన (పడిపూజ)
సెల్ : 99482 74598, 90309 23208, 98492 89092



**శంఖవరం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరం గ్రామంలో ఈనెల 24వ తేదీన శ్రీ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి 34వ లక్ష బిల్వార్చన పడిపూజ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. కాకినాడకు చెందిన రవి శర్మ సారధ్యంలో మాలదారులు అయ్యప్ప స్వామికి లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మరోతు తాతాజీ, బైరా రామారావు, కందా శివ మాట్లాడుతూ 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం శంఖవరం గ్రామంలో స్వాములు ఆధ్వర్యంలో పేటతుళ్ళు కార్యక్రమం వైభవంగా జరుగుతుందని, రాత్రి ఏడు గంటలకు పడిపూజ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సకల దీక్షాపరులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద మాలదారులకు 41 రోజులు అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదానానికి పర్వత చంటిబాబు, మరోతు తాతాజీ, పడాల శ్రీను, కందా శివ, బైరా రామారావు, ముదునూరు వరలక్ష్మి, పుర్రె మణికుమార్, పర్వత సుభాష్, పర్వత రామకృష్ణ, పేకేటి రమణ, ముత్తం శ్రీను, గుండబిల్లి దొరబాబు, పెనుమచ్చు సూరిబాబు, సతీష్, బాబ్జి, నాగ దుర్గ, బాబి, నాని స్వాములు విరాళాలు అందజేశారు.

# శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు విరాళం అందజేత



**శ్రీశైలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్న ప్రసాద వితరణకుధనంజయ,మదనపల్లి వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,011 /-లను అందజేశారు. ఈ మొత్తాన్నిపర్యవేక్షకులుకె.అయ్యన్నకు అందజేయడం జరిగింది.దాతకుతగురశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# జనసేన పార్టీ కార్యాలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం



**నర్సీపట్నం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో ప్రతీ రోజు మధ్యాహ్నం సమయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర గురువారం హాజరై స్వయంగా పేదలకు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యాలయంలో నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన పంచాడ హరినాథ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతీ రోజు మధ్యాహ్నం ఎంతో మంది పేదలకు, అభాగ్యులకు అన్నదానం చేయడం మంచి పరిణామమన్నారు. జనసేన పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 24-10-2025

# సునీత గెలుపు ఖాయం....

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య జోష్యం....



**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం తథ్యం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. గురువారం నాడు ఆయన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి లతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ లో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజలను కలిసి సునీతకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించడం ద్వారా ప్రభుత్వం కళ్లు తెరిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మురుగు కాలువలను శుభ్రం చేయించిన స్వామి....





**భువనగిరి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల జింకన్న గూడెం లోని మురుగు కాలువల దారులను సమీపంలోని వెంచర్ నిర్వాహకులు మూసివేయడంతో చివరి వీధిలో మురికి కాలువలు పూర్తిగా మురుగునీరుతో నిండిపోయి, ఆ సమీప ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఫంగరెక్క స్వామి గురువారం నాడు మున్సిపల్ సిబ్బందితో మురుగు కాలువలను శుభ్రం చేయించి, మురుగునీరును నిలువకుండా చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబితా గోపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్ నర్సింగరావు, మున్సిపల్ సిబ్బంది, కాలది ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## వెంగల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ముండ్ల దయాకర్ మామిళ్ల యేసయ్య



**యర్రగొండపాలెం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో,యర్రగొండపాలెం నియోజకవర్గం ఇంచార్జి ,రాష్ట్ర అధికార ప్రతినిధి మన ప్రాంత అభివృద్ధి ప్రధాత నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో యర్రగొండపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా మొదటి సారిగా ఎన్నిక అయిన స్నేహశీలి, మృధు స్వభావి,మండల నాయకులందరి మన్ననలు పొందుతున్న మాజీ ఎంపీటీసీ నూతన టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు, చిట్యాల వెంగల్ రెడ్డి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు మరిన్ని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాం.

## నిలువ నీడ లేక చెట్టు కింద జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి





**చెరుకుపల్లి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఆరుంభాకాలో రోడ్డు పక్కన జీవిస్తున్న పొట్లూరి సుబ్బారావు కుటుంబం నిలువ నీడ లేక చెట్టు కింద జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి ఈ విషయాన్ని యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ నాయకత్వం బాపట్ల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రకాష్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళగా వెంటనే స్పందించి విజిట్ చేయడం జరిగినది అలాగే ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ ఓ ప్రకాష్ గారు యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య ఎంబీఏ. ఎల్ ఎల్ బి.బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ పాల్గొన్నారు

## కెసిఆర్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన గొంగిడి దంపతులు....



**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతుల కనిష్ట పుత్రిక వివాహ ఆహ్వాన పత్రికను గురువారం నాడు ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అందజేశారు.....

## ఎస్సీసీఎల్ వారి ఆధ్వర్యంలో బెల్లంపల్లి %చీూ%.2 గ్రౌండ్ లో మెగా జాబ్ మేళాలి

నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం:జీ ఎం రాధాకృష్ణ



**బెల్లంపల్లి అక్టోబర్ 23(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ%శీ%లోని ఏఎంసీ ఏరియాలోని నంబర్ 2 క్రీడా మైదానంలో ఈనెల 26న జరిగేటువంటి మెగా జాబ్ మేళా కు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ...బెల్లంపల్లి అలాగే పరిసర ప్రాంత నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా లో పాల్గొని సాధ్వినియోగం చేసుకోగలరని మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 70కి పైగా కంపెనీలు పాలుపంచుకుంటాయని,అర్హతలు7వ తరగతి మొదలుకొని 10వ తరగతి, ఇంటర్,డిగ్రీ,బిటెక్ అర్హతలు కలిగినవారు %ఙ=% కోడ్ ద్వారా అప్లై చేసుకోవాలని వరన్నారు.అనంతరం వారికీ కన్ఫర్మేషన్ కోడ్ వస్తుందని తెలిపారు.ఈనెల 26న ఉదయం 8.30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు అప్లికేషన్లు తీసుకునే గడువు ముగుస్తుందని అన్నారు.ఈ మెగా జాబ్ మేళాకు సుమారుగా 2000 మంది నిరుద్యోగులు వస్తారని అంచనా అన్నారు.వారిని దృష్టిలో పెట్టుకొని వచ్చినవార%శీ%దరికి భోజన సదుపాయం కూడా సింగరేణి వారే కల్పిస్తున్నారని తెలిపారు...ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## సిపిఎం పోరాట ఫలితమే రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన.

సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెల్లడి....



**బూర్గంపాడు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని తారపాక లోని మసీదు రోడ్డు నుండి తాళ్లగుమ్మూరు, ముత్యాలమ్మ గుడి ప్రాంతం వరకు గల రోడ్డు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితమే నేడు రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన అని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాడు భద్రాచలం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావు మూడు కోట్ల రూపాయలతో రోడ్డు, మురుగు కాలువల పనుల కోసం శంకుస్థాపన చేశారని చెప్పారు. సిపిఎం పార్టీ చేసిన పోరాటపలతమే రోడ్డు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. సుందరయ్య నగర్లో మంచినీటి ట్యాంకు ప్రారంభించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం హర్షనీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేసి, అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుందని

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు.



**సూర్యాపేట, అక్టోబర్ 23,(అఖండ బూమి న్యూస్):** గురువారం ఆయన మునగాల మండలం మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 7 వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠాలు చదివించగా, వారు సరిగ్గా చదవకపోవటంతో పాటు, హోమ్ వర్క్, నోట్ బుక్స్ సరిగ్గా లేకపోవటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎం ఈ ఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఫలితాలు, ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని చరవాణి ద్వారా డి ఈ ఓ అశోక్ ని ఆదేశించారు. విద్యార్థులకు మాతృ భాషైనా తెలుగులో రాయటం, చదవటంలో సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు తెలుగు, ఇంగ్లీష్ ఒక పేజీ రాయాలని, రెండు పేజీలు చదవాలని మరలా రెండు నెలల తర్వాత ఈ పాఠశాలకు వస్తానని, అప్పటిలోగా ప్రతి ఒక్కరు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లలో పట్టు సాధించాలని అన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, అంకెలు చదివించారు. పేరు, తల్లిదండ్రుల పేరు,ఊరు, మండలం పేర్లు అడిగి తెలుసుకొని పిల్లలు చాలా హుషారుగా ఉన్నారని కితాబునిచ్చారు.ప్రతి రోజు ఇంటి వద్ద రెండు గంటలు పాటు చదువుకోవాలని పిల్లలకు సూచించారు. అంగన్వాడీ పిల్లలతో ముచ్చటించారు అలాగే మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు. భాలింతలు, గర్భిణీ లు,హై రిస్క్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు మురళి కృష్ణ, మణెమ్మ, అంగన్వాడీ టీచర్లు అనిత, సదాలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. వ్యవసాయ తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులుగా కుంభం కృష్ణారెడ్డి కు ఇవ్వాలని వినతి పత్రం అందజేసిన : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్..!! కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాంపల్లి మాజీ సర్పంచ్, కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గత పది సంవత్సరాలుగా వారి సేవలు, రాష్ట్రంలో అందియడం జరిగింది.. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో చేయూతనిచ్చిన మన ప్రియతమ నాయకులు కుంభం కృష్ణారెడ్డి గారికి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఇవ్వాలని రైతుల పట్ల, ఎంతో అవగాహన ఉన్నది కనుక రైతు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన కుంభం కృష్ణారెడ్డి గారికి, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, గారిని కోరారు..

# ఏపీ మద్యం కుంభకోణం.. కల్తీ మద్యం ఘటనల్లో కర్త కర్మ..క్రియ..జగనే : మాజీమంత్రి ప్రత్తిపాటి

మద్యం అమ్మకాల్లో పారదర్శకత.. కల్తీమద్యం గుర్తింపు.. బెల్టు షాపుల నియంత్రణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టింది.

ప్రజాభిప్రాయంతో పారదర్శకంగా కూటమిప్రభుత్వం అమలుచేస్తున్న మద్యం పాలసీని పక్కరాష్ట్రాలు అధ్యయనం చేస్తుంటే.. జగన్ తప్పుపట్టడం హాస్యాస్పదం.

తాడేపల్లి ప్యాలెస్ వద్ద దహనమైన ఫైళ్ల తాలూకా సీసీటీవీ ఫుటేజ్ ఎందుకు బహిర్గతం చేయలేదో జగన్ చెప్పాలి

**చిలకలూరిపేట అక్టోబర్ 23 ( అఖండ భూమి న్యూస్):** " రాష్ట్రాన్ని ఆవహించిన మద్యం రాక్షసిని పెంచి పోషించింది జగన్..వైసీపీయే. తన స్వార్థం కోసం ఐదేళ్లలో ఏపీని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్... విషపూరిత మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి వందలమందిని పొట్టనపెట్టుకున్న జగన్.. కూటమిప్రభుత్వం ప్రజాహితంతో, పారదర్శకంగా అమలుచేస్తున్న మద్యం విధానాన్ని విమర్శించడం హాస్యాస్పదం.

**బెల్టు షాపుల నియంత్రణ కోసమే ప్రభుత్వం యాప్ ప్రవేశపెట్టింది..**

పారదర్శక మద్యం పాలసీలో భాగంగానే కూటమిప్రభుత్వం కల్తీమద్యం గుర్తింపునకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ " ఏ.పీ.టి.ఏ.టి ఎస్." మరియు "ఎక్సైజ్ సురక్షా" అనే విశేష యాప్‌లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూ అర్ కోడ్ ను యాప్ ద్వారా స్కాన్ చేస్తే తయారీ సంస్థ, తయారీ తేదీ, సంస్థ లైసెన్స్ వివరాలు సమాచారం కనిపిస్తుంది. దీనివల్ల నాణ్యమైన, కల్తీ మద్యం మధ్య తేడాలను తేలిగ్గా గుర్తించవచ్చు. మద్యం సరఫరాలో జరిగే అక్రమాలు..బెల్టు షాపుల విక్రయాలు గుర్తించి కట్టడి చేయడానికి యాప్ దోహదపడుతుంది. ఈ యాప్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేకచర్యలు చేపట్టింది. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల తనిఖీల్లో భాగంగా యాప్ పై మద్యపానప్రియులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ విధంగా జగన్ తన పాలనలో ప్రజారోగ్యాన్ని రక్షించేలా మద్యం అమ్మకాలు నిబద్ధతగా ఎందుకు జరపలేదో సమాధానం చెప్పాలి.

**క్యూఆర్ కోడ్ లు మార్చడం చాలా చిన్నవిషయమనేది ప్రజల భావన**

తమ హాయాంలో క్యూ ఆర్ కోడ్ లు స్కాన్ చేసే విధానం ప్రవేశపెట్టామని, నకిలీ మద్యం లేకుండా చే శామంటున్న జగన్ మాటలన్నీ పచ్చిబూటకాలే. డిస్టిలరీల్లోనే కల్తీమద్యం తయారుచేయించి హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించి, నేరుగా మద్యం దుకాణాలకు సరఫరా చేయించి. అధికధరకు అమ్మి, అమాయకుల్ని బలి తీసుకున్న పాపం జగన్ దే. సూట్ కేస్ కంపెనీలు.. క్విడ్ ప్రోకో విధానాలతో లక్షలకోట్లు దిగమింగిన ఆర్థిక నేరస్తుడికి, మద్యం సీసాలపై ముద్రించే కోడ్ లు మార్చడం.... చాలా చిన్న విషయమని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని విషపూరిత మద్యం.. గంజాయి..డ్రగ్స్ కు కేరాఫ్ అడ్రస్ గా మారిస్తే.. చంద్రబాబు తన అనుభవం.%ౌ% సమర్థత.. విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి.. ప్రజాసంక్షేమంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిపే కృషి చేస్తున్నారు. 2019-24 మధ్య వెలుగుచూసిన మద్యం కుంభకోణం, ఇటీవలి కల్తీమద్యం ఘటనల్లో కర్త..కర్మ..క్రియ సర్వం జగన్ మోహన్ రెడ్డే. ఈ నిజం ప్రజలు గ్రహించారు కాబట్టే... మద్యం అమ్మకాల సొమ్ముతో మళ్లీ అధికారంలోకి రావాలన్న జగన్ కలల్ని కల్లలు చేసి శాశ్వతంగా ప్యాలెస్ లకు పరిమితం చేశారు. విషప్రచారం..విమర్శలతో చంద్రబాబు ప్రభుత్వ పనితీరుని తప్పుపట్టాలనే జగన్ కుటిల యత్నాలు.. వైసీపీ నేతల పన్నాగాలను ప్రజలు తప్పక ఛీ కొడతారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.



# ఇంద్ర క్రాంతి పథకం ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల్ ప్రత్యేక అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ బాబా పూర్ గ్రామంలో గురువారం నాడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేసిన భీమ్గల్ మండల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మరియు కమ్మర్పల్లి సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి ఎంపీడీవో మాట్లాడుతూ ఇంద్ర క్రాంతి పథకం ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రైతు ఒక పండించిన పంట తీసుకువచ్చి ఇక్కడ అమ్మినట్లయితే గిట్టుధర తో పాటు బోనస్గా ఇవ్వబడుతుందని రైతులకు తెలియజేశారు రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని పదేపదే రైతులకు సూచించారు ప్రతి సంవత్సరం ఎక్కడైనా ఒక చోట దళారులు లక్షలాది రూపాయలు ముంచేస్తున్నారని ఎన్నోసార్లు పేపర్ల ద్వారా వార్తల్లో ద్వారా చూసినాము అందుకే తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు గ్రామ గ్రామాల్లో పెట్టడం జరుగుతుంది అక్కడికే తీసుకువచ్చి ఇవ్వాలని కోరారు సన్న వడ్లు ఒక క్వింటాల్ కి 2390 మరియు 500 బోనస్ ప్రభుత్వం ద్వారా ఇవ్వబోతుంది ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు మన ఇంటి దగ్గరనే ఆరపోసుకొని తీసుకోరావాలని రైతులకు కోరారు కొనుగోలు కేంద్రాలు సమీపంలో ఆరబెట్టడం ఇబ్బంది కరం అవుతుందని రైతులు గమనించి ఇంటి దగ్గరనే ఆరపెట్టుకొని తీసుకురావాలని ఎంపీడీవో రైతులకు కోరారు ఆరిన వడ్లు అయితే ఎటువంటి కటింగ్ ఉండకూడదని రైతులు గమనించాలని చెప్పడం జరిగింది కమ్మర్పల్లి సొసైటీ చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇంద్ర క్రాంతి పథకం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు ఐకెపి కొనుగోలు కేంద్రాలకి వరి ధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ సంస్థలకు ఇస్తే డబ్బులు ముంచే ఛాన్స్ ఉండదని నర్సారెడ్డి రైతులకు చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ఇందిరా క్రాంతి పథకం అధికారులు కుంట శ్రీనివాస్ ట్రస్టు లింబాద్రి కేపీ అధికారులు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హాజరయ్యారుకమ్మర్పల్లి సొసైటీ చైర్మన్ నర్సిరెడ్డి మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ భీమ్గల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామి భీమ్గల్ పట్టణ అధ్యక్షుడు జై జై నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరస అనంతరావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డి నాగేంద్ర వాకా మహేష్ బాబా పూర్ మైనార్టీ నాయకుడు యమ్మే కలీం అజార్ సలీం నవీన్ రాడే మురళి బేతల గంగ బాపు మంద గోవర్ధన్ నిజామాబాద్ జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ మేరాజ్ ఈ ప్రారంభత్సవాలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు మహిళ రైతులు యువకులు పాల్గొన్నారు

## కబ్జా ఐన సింగరేణి భూమిని అధీనంలోకి తీస్కొని కంచె వేసిన సింగరేణి యాజమాన్యం







**బెల్లంపల్లి అక్టోబర్ 23(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని క్రాస్కట్ గని భూమి కబ్జాకు గురైందని బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గతంలో మందమర్రి జనరల్ మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దానిపై వారు సానుకూలంగా స్పందించి గురువారం క్రాస్కట్ గని భూమి మొత్తాన్ని సింగరేణి ఆధీనంలోకి తీసుకొని ఇనుప పోల్స్,ఇనుప కంచె వేసి భూమిని కాపాడడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కబ్జా చేసిన మైన్ భూమిని సింగరేణి అధీనంలోకి తీస్కుకొన్న విషయమై జిఎంకు బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుంది.ఇట్టి విషయమై నేడు సింగరేణి జనరల్ మేనేజర్ ను కలిసి చుట్టుపక్కల కబ్జాయినా భూముల విషయంపై చర్చించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి సిపిఐ పట్టణ కార్యదర్శి,కొంకుల రాజేష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు,గెల్లి జయరాం మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,ఎండీ.అఫ్జల్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఆడెపు మహేష్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి,పసుపులేటి వెంకటేష్ ఎంసిపిఐ(యూ)జిల్లా సహాయ కార్యదర్శి,అమానుల్లా ఖాన్ టిడిపి ఉమ్మడి జిల్లా కార్యదర్శి,అంబాల మచ్చయ్య టిడిపి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు...

## రైతు సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయం ముందు కిసాన్ మోర్చా ఆందోళన....





**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి అనుబంద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా హాజరై మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరంభించారు. వెంటనే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోకుంటే బిజెపి అనుబంద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్, కామిటికారీ కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి, పట్టన, మండల ప్రధాన కార్యదర్శులు ఏలుగల వెంకటేష్, అంకం శ్రీను, కేశవత్యం అమరేందర్, తోట మల్లయ్య, ఎలగందుల సురేష్, బందెల సుభాష్, పత్తి రాములు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శేషతత్యం అర్చన, నాయకులు ఐలి సందీప్, ఎగ్గిడి సంపత్, కంతుల శంకర్, గుర్రం నరసింహులు, తేరాల శంకర్, గాజుల సారయ్య, కంటి రవి, శ్రీను, సుధా, రాజు, కట్ట అమరేందర్ రెడ్డి, కొండరాజు శ్రీను,

# అనపర్తిలో ఇన్నాళ్లకు జన్మభూమి హాల్ట్ సాధించాం

-రామచంద్రపురం, మండపేట వాసులకూ ప్రయోజనం
-ఎంపీ పురందేశ్వరి కృషికి ధన్యవాదాలు
-రాయవరం ఘటనలో బాధితులకు పరిహారం మంజూరు
-మంత్రి సుభాష్ సమక్షంలో పరిహారం అందజేస్తాం
-ఆరోగ్యశ్రీ బకాయిలకు కారణం వైసిపి కాదా
-కరోనా సమయంలో బయటపడ్డ సత్తి సూర్యనారాయణ రెడ్డి నైజం
-ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న చిరకాల వాంఛ నెరవేరిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. ఎంపీ పురందేశ్వరి కృషితో ఈ విజయాన్ని సాధించామని ఆయన చెప్పారు. ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ కు అలాగే ఈ ఫైలు కదలడానికి ఎప్పటికపుడు సహకరించిన తమ పార్టీకి చెందిన రైల్వే ఎంప్లాయిస్ నాయకుడు ఉన్నికృష్ణన్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. క్వారీ ఏరియాలోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడారు. 1996-97లో తన తండ్రి మూలారెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా గోదావరి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో హాల్ట్ కోసం చేసిన ప్రయత్నం నెరవేరిందన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనపుడు రత్నాచల్, జన్మభూమి ఎక్స్ ప్రెస్ లు హాల్ట్ కోసం చేసిన ప్రయత్నంలో రత్నాచల్ సాధించామని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆతరువాత వైసిపి హయాంలో జన్మభూమి సాధించేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు తప్ప సాధించిందేమీ లేదని ఆయన అన్నారు. 2024ఎన్నికల సందర్బంగా ఎంపీ పురందేశ్వరి, తాను ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చామని, ఎంపీ కృషితో ఈ 15నెలల్లో సాధించగలిగామని ఆయన వివరించారు. హాల్ట్ ఎప్పటి నుంచి అనేది త్వరలోనే ప్రకటించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు. జన్మభూమి ఎక్స్ ప్రెస్ అనపర్తిలో ఆగడం వలన అనపర్తి, పరిసర ప్రాంత వాసులకే కాకుండా రామచంద్ర పురం, మండపేట నియోజక వర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఫైనాన్స్ వ్యాపారం చేసేవాళ్ళు నిత్యం విజయవాడ, విశాఖపట్నం ప్రయాణాలు సాగిస్తుంటారని వారందరికీ జన్మభూమి హాల్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. అనపర్తి రైల్వే స్టేషన్ అమృత పథకంలో రూ 39కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని, బిక్కవోలు స్టేషన్ కి అమృత ఫేజ్ 2లో ఆమోదం లభించిందని ఆయన చెప్పారు. అనపర్తి, కేశవరం పై ఓవర్లు కూడా పూర్తి అవుతాయని ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి చెప్పారు. ఈవిధంగా తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ఎంపీ పురందేశ్వరి సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక రాయవరంలో బాణసంచా పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ 15లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ ఘటన ప్రమాదవ శాత్తూ జరిగిందే తప్ప మానవ తప్పిదం వలన కాదని ప్రభుత్వం నియమించిన కమిటీలు విచారణ అనంతరం నివేదిక ఇవ్వడంతో కార్మిక శాఖ నుంచి పరిహారం మంజూరు చేశారని ఆయన వివరించారు. కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో శుక్రవారం పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సాంకేతికంగా కోనసీమ జిల్లా అయినప్పటికీ ప్రమాదంలో చనిపోయినవాళ్లు అనపర్తి నియోజకవర్గ పరిధిలో వాళ్ళని ఆయన తెలిపారు. పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకు పోవడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలు కాదా అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిసి మాట్లాడతారో, తెలియక మాట్లాడతారో అర్ధం కాదన్నారు. కరోనా సమయంలో వాళ్ళ కూడా తిరిగే విలేకరికి కరోనా సోకితే, రూ 5లక్షలు కడితేనే ఆసుపత్రిలో ప్రవేశం అని చెప్పిన విషయం సూర్యనారాయణ రెడ్డి మరిచి పోయారా అని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ బకాయిలే కాదు, రైతుల బకాయిలు, కాంట్రాక్టర్ల బకాయిలకు వైసీపీ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఈ వర్షాలకు కలుపువచ్చే పంటలకు ఎకరానికి క్విజాలోఫోస్ ఈథైల్ 400మిల్లీ లీటర్లు పిచికారి చేయాలి




**యర్రగొండపాలెం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు: ఇటీవల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గురిజేపల్లి, గొల్లవిడిపి గ్రామాలలోని వివిధ పంటలను మండల వ్యవసాయ అధికారి కే. నీరజ పరిశీలించారు. ముందుగా ప్రత్తి,మొక్క జొన్న,కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొన్నిచోట్ల ప్రత్తి పంటలో అధిక నీరు ఉన్నట్లుగా గమనించడం జరిగింది. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. అధిక వర్షాల్లో వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. మొక్కజొన్న పంటలో పెరుగుదల దశలో ఉన్నట్లయితే, ముందుగా ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటికి పంపాలి తర్వాత ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాషియం పై పాటుగా వేయాలి.కాండం తొలిచే పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉంది. దీని నివారణకు 400 మిల్లీమీటర్లు ప్రొఫెనోఫాస్ ప్రొపికోనజోల్ 200 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారీ చేయాలి. ప్రత్తి పంటలో ముందుగా ముంపు నీటిని తీసివేయాలి. ఈ వర్షాలకు కలుపువచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎకరానికి క్విజాలోఫోస్ ఈథైల్ 400మిల్లీ లీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేయాలి. ప్రత్తి లో పూత కూడా రాలే అవకాశం ఉంది దీని నివారణకు బోరాక్స్ లీటర్ నీటికి 1.5గ్రాములు కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. కాయ దశలో ఉన్న ప్రత్తిలో కాయ కుళ్ళు రావడానికి అవకాశం ఉంది కాబట్టి దీని నివారణకు కాపారాక్సి క్లోరైడ్ 30 గ్రాములు మరియు రెండు గ్రాములు ప్లాంటోమైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. కంది పంటలో ఎండు తెగులు రావడానికి అవకాశం ఉంది దీని నివారణకు ఒక గ్రాము కార్బన్డిజం ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. దీనితోపాటుగా కంది పైరుకు ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఎరువులను వేయాలి.

# అమ్మవారి సన్నిధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.....








**తుర్కపల్లి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పలుగుల మైసమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. అనంతరం మండలంలోని వీరరెడ్డిపల్లి, మాదాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ పర్యటన



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి కలిసిన సందర్భంలో భీంగళ్ళ వచ్చేనెల ఐదు నవంబర్ నాడు లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు పాలు గుణాలని ఆవహించడం జరిగింది రాష్ట్ర అధ్యక్షుడు గా తొలిసారి జాతర రావడం సంతోషకరం అని చెప్పడం జరిగింది వచ్చే నెల 5 న జరిగే లింబాద్రి గుట్ట (నింబాచల) లక్ష్మి నరసింహ స్వామి జాతర కు హాజరు కావాల్సిందిగా %పూజజ% అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి ఆహ్వానపత్రము అందజేసిన దేవాలయం పురోహితులు పార్థసారధి గారు ఈ యొక్క కార్యక్రమంలో భీంగల్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ బడా భీమ్గల్ కాంగ్రెస్ నాయకుడు బుర్ర సిరినివాస్ పిప్పిరికి చెందిన అరిగిన జనార్ధన్ నిజామాబాద్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగిందని చెప్పారు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ లింబాద్రిగుట్ట జాతరకు ఐదో తారీకు నాడు తప్పకుండా హాజరు అవుతానని భీంగల్ నుంచి వచ్చిన నాయకులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు

# నరసింహ స్వామి వారిని దర్శించుకున్న కవిత....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు....

# రాష్ట్రంలో కొత్తగా ఏడు డయాలసిస్ కేంద్రాలు

పీపీపీ విధానంలో నిర్వహణ.



**శ్రీశైలం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,శ్రీశైలంప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రాష్ట్రంలోని కిడ్నీ బాధితుల కోసం కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట. విజయనగరం జిల్లా ఎస్. కోట. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం. బాపట్ల జిల్లా అద్దంకి. నంద్యాల జిల్లా సున్నిపెంట. చిత్తూరు జిల్లా పీలేరు.శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరివైద్యశాలల్లో ఇవి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. పీపీపీ విధానంలో వీటిని నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఒక్కోకేంద్రంలో 5 చొప్పున రక్తశుద్ధి యంత్రాలు,ప్రతి కేంద్రానికి అనుబంధంగాఆర్వో ప్లాంటు ఏర్పాటవుతాయని తెలిపారు.

# ఐదు మండలాల అధ్యక్షులను ప్రకటించిన ఎరిక్షన్ బాబు

చిట్యాల వెంగళరెడ్డి,పుల్లలచెరువు పోట్ల గోవిందు,దోర్నాల - షేక్ మాబు,త్రిపురాంతకం - మేకల వలరాజు యాదవ్,పెద్దారవీడు - మెట్టు శ్రీనివాస్ రెడ్డి



**యర్రగొండపాలెం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ 5 మండలాల అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక - పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని యర్రగొండపాలెం నియోజకవర్గ 5 మండలాల నూతన అధ్యక్షులను కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా ఎన్నికైన 5 మండలాల అధ్యక్షులను టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పార్టీ కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.యర్రగొండపాలెం చిట్యాల వెంగళరెడ్డి,పుల్లలచెరువు పోట్ల గోవిందు,దోర్నాల - షేక్ మాబు,త్రిపురాంతకం - మేకల వలరాజు యాదవ్,పెద్దారవీడు - మెట్టు శ్రీనివాస్ రెడ్డి నూతన కమిటీలు నేటి నుండి బాధ్యతలు తీసుకోనున్నారని, పార్టీ కార్యక్రమాలను బలోపేతానికి కృషి చేయాలని, కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని ఎరిక్షన్ బాబు గారు కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**యర్రగొండపాలెం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** బ్రిలియంట్ హైస్కూల్లో పాఠశాల స్థాయిలో జన విజ్ఞాన వేదిక సైన్స్ టాలెంట్ టెస్ట్ ని గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. 8,9,10వ తరగతుల విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి కుల్లాయప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పోగొట్టేందుకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి భవిష్యత్తులో విద్యార్థులు సైంటిస్టులుగా మారడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సురేష్,గణిత ఉపాధ్యాయులు శ్రీను, తెలుగు ఉపాధ్యాయులు షేక్ యాసిన్,సాంఘిక ఉపాధ్యాయులు నానా నాగేశ్వరరావు, హిందీ ఉపాధ్యాయుడు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసన నుండి ప్రజలను రక్షించాలి....



కోళ్ల ఫారం ముందు గ్రామస్తుల నిరసన....

**భువనగిరి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** తమ గ్రామంలోని తిరుమల హార్చరీస్ (కోళ్ల ఫారం) నుండి వెదజల్లే దుర్వాసన నుండి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు కోళ్ల ఫారం ముందు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ దుర్వాసన వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దుర్వాసన రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఫలితంగా గ్రామంలో ఈగలు విద్యను మించి అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే దుర్వాసననుండి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామస్తులుతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.....

# అడవి ఇల్లు పీకి పందిరేస్తే ఏం బాగుటంది!

ఇల్లును అడవడవి అంగడ%శీ%గడి, ఆగమాగం చేస్తే ఎట్లుంటది! అడవెంత తిరిగినా ఇంటికి చేరితేనే అదో తృప్తి. పొద్దు గూట్లే పడకముందే తావుకు చేరుకోవాలి. పచ్చిలెక్క తిరిగి తిరిగి రెక్కలన్నీ అలిసిపోంగ ఎండిన ఆకులపై వెన్నెల కురిసినట్లు మూగ నేలను తడపని ఈ ప్రవాహం ఏ మొక్కలకు పాదులు కట్టడానికి! ఏ వాదం తెలియని పక్షి పిల్లలు తల్లి నోట కరిచి తెచ్చే గింజలకే కదా ఆరాటం! బుక్కెడు బువ్వకే కదా ఈ పోరాటం! అందుకే అంటాను అడవి పచ్చగుండాలి. అడవిని నమ్ముకున్న మనిషీ కలలూ పచ్చగుండాలి. వైరుధ్యాలుజి చెట్ల మధ్య రాపిడి పుట్టించి అడవికి మంట రాజేయొద్దు. నమ్ముకున్న తన పిల్లల తిండి కొరకే కదా! ఇంత తిప్పల. ఆశల రెక్కలు కట్టుకొని కొండకోనల్లో సుడిగాలుల్ని తట్టుకుంటూ బిడ్డల కోసం పడే తపన ఈనాటిదా! అదో నిరంతర క్రియ. ఇల్లు అడవి వైరి సమాసం కాదు! రణమే తప్ప వ్యాకరణ గోల తెలియదు వాటికి. అవి అవిభాజ్య సమాంతర రేఖలు. కలవక పోవచ్చు! పక్కపక్కనే పయనిస్తూ లక్ష్యం వైపుకే సాగుతుంటాయి. ఇల్లు పచ్చగుండాలి. ఊరు పొలిమేరలో ఉన్న అడవీ పచ్చగుండాలి. పచ్చదనం కోరని మనిషుంటాడా! అదే మన ఆయుధం కావాలి అదే మన ఆశయం కావాలి.

# వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల బ్రోచర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్....



**భువనగిరి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి వేడుకలను భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన జయంతి సందర్భంగా ముద్రించిన బ్రోచర్లను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల నుండి పాదయాత్ర ద్వారా వచ్చే వందలాది మందిని ఎంపిక చేసి ఈ మహా పాదయాత్రలో భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. పాదయాత్ర కొనసాగే దారి పొడవున చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

# స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధనల ఎత్తివేతకు క్యాబినెట్ ఆమోదం.....



**హైదరాబాద్ అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధనలను ఎత్తివేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లో సెక్షన్ 21 (3) ను తొలగించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ విషయంపై ఇప్పటికే కొందరు మంత్రులు ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసిందే, తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్య మంత్రి నేతృత్వంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది....

అఖండ భూమి

శుక్రవారం 24-10-2025

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన సంతోష్ యువసేన



**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన వానరాశి మైసయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, భీమ గాని యువసేన అధ్యక్షులు భీమగాని సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో బియ్యాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ యువసేన సభ్యులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన గ్యార సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సాయిలు కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## గో సంరక్షకులపై కాల్పులు జరిపిన గుండాలను కఠినంగా శిక్షించాలి....

బిజెపి కార్యాలయానికి వెళ్ళిన రాష్ట్ర అధ్యక్షులు, నాయకుల అక్రమ అరెస్టు హేయనీయం....

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి....



**ఆలేరు అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ సమీపంలో సంరక్షకునిపై కాల్పులు జరిపిన గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకులతో కలిసి బిజెపి కార్యాలయానికి వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం హేయనీయమని బిజెపి మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ లు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు. శాంతి భద్రతల సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకరి సుజన్ కుమార్ గౌడ్, ఏలుగల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్, తునికి దశరథ, సముద్రాల శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జి వడ్డేపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

-అధికారులు ప్రభుత్వ భూములను రక్షించాలి..

-ఫిర్యాదు చేస్తే ఏం వస్తుంది..

పైసలు ఇస్తా తీసుకోండి..

-రాయబారం చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నర్సారెడ్డి..

-ఆర్మూర్ సబ్ కలెక్టర్-మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు..

-ఎమ్మార్పీఎస్ మైలారం బాలు ఆరోపణ..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, క్రికెట్ కోటర్మూర్ సర్వేనెంబర్ 203/3 అసైన్డ్ భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగల నర్సారెడ్డి అనే వ్యక్తి 24 ఇండ్లు నిర్మాణం చేస్తున్నాడని, దీనికి మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చారని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ మైలారం బాలు ఆరోపించారు. గత కొన్ని నెలల నుండి అధికారులకు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేస్తే ఏం వస్తుంది, డబ్బులు ఇస్తా తీసుకోండని తీగల నరసారెడ్డి అతని స్నేహితులతో రాయబారానికి పంపిస్తున్నారన్నారు. పైగా అందరికీ డబ్బులు ముట్టాయని ఎవరు ఏమి చేయలేరని అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని తీగల నర్సారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మైలారం బాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అనుమతి ఒకటి-నిర్మాణం మరొకటి

-అనుమతి తీసుకుంది ఇంటి నిర్మాణానికి..

-నిర్మాణం చేస్తున్నది కమర్షియల్ భవనం..

-సెట్ బ్యాక్ లేకుండానే గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మూడంతస్తుల భవన నిర్మాణం..

-చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని 29వ వార్డు మంథిని బ్లాక్ లో రేవంత్ సింగ్ అనే వ్యక్తి 250 గజాల స్థలంలో టీఎస్ బి పాస్ లో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మూడంతస్తులు అనుమతికి విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా భవన నిర్మాణం చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం మూడంతస్తుల భవనానికి ఆరు సెంటీమీటర్ల స్థలం వదిలి నిర్మాణం చేపట్టాలి, కానీ ఎలాంటి స్థలం వదలకుండానే మూడంతస్తుల భవనం ఏర్పాటు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అనుమతికి విరుద్ధంగా నిర్మాణం చేస్తున్న భవనంపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని నోటీసులు జారీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 20వ వార్డు క్లాసిక్ ఫంక్షన్ హాల్ ప్రక్కన నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేశారని ఇంటి యజమాని మహమ్మద్ సల ఉల్లా ఖాన్ కు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. టి ఎస్ బి పాస్ లో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా మూడు మడగల నిర్మాణం చేశారు. ఎట్టకేలకు మున్సిపల్ కమిషనర్ స్పందించి యజమానికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించడంతో టౌన్ ప్లానింగ్అధికారులు నోటీసులు జారీ చేశారు.

# షాద్ నగర్ చేరుకున్న లోక్ దళ్ పార్టీ రథయాత్ర

పట్టణ కూడలిపై అంబేద్కర్ కు నివాళి..





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ పట్టణంలో రోడ్ షో. మీరు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారు.. అధికారాన్ని మీ చేతికి ఇచ్చారు.. కానీ హామీలను తీర్చాల్సిన మీరు అధికారంతో కాలక్షేపం చేస్తున్నారు.. ప్రజల సమస్యలు ఎప్పుడు తీరుస్తారు.. రిజర్వేషన్లు ఎప్పుడు కల్పిస్తారు.. ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏమిటి..? అంటూ మాజీ ఎమ్మెల్సీ, లోక్ దళ్ పార్టీ నేత కపిలవాయి దిలీప్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ చేపట్టిన రథయాత్ర గురువారం సాయంత్రం పట్టణానికి చేరుతుంది. ఈ సందర్భంగా పట్టణ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన అనంతరం రోడ్ షో చేపట్టారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**హామీల అమలు ఎప్పుడు..**

కపిలవాయి దిలీప్ కుమార్. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తుందో చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ ప్రశ్నించారు. రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీల కోసం ప్రత్యేకంగా సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలంటే మెంట్ చేశారు. రాష్ట్రంలో 28 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వారి అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇప్పించాలని అన్నారు. నిరుద్యోగుల సొంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగుల రుణాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల భృతిని తక్షణమే బకాయిలతో సహా చెల్లించాలన్నారు. రైతులకు పరిహారాల చెల్లింపు, మద్దతు ధర, రైతు భీమా వంటి అంశాలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపు తో పాటు ఆరు గ్యారెంటీ లపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి లబ్ధిదారులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మల్లేష్ ముద్దం తదితరులు పాల్గొన్నారు..

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి.




ఏఐటీయూసీ డిమాండ్....

**భువనగిరి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల బిల్లులు, వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్లు డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు వారు మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం వంట చేయాలని అధికారులు చెబుతున్నారని, పెండింగ్లో ఉన్న బిల్లులు ఇప్పించడంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. వంట కార్మికులకు మార్కెట్లో అప్పు ఇచ్చే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా వేతనాలు, బిల్లులు చెల్లించకుంటే వంటలు ఏ విధంగా చేస్తారని అధికారులను నిలదీశారు. మధ్యాహ్న భోజనం వంటతో పాటు రాగి జావా తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్లు, ఖర్చు అధికం అవుతుందని అన్నారు. పారుతోష్కం లేకుండా తయారు చేయడం ఇబ్బంది కనుక రాగిజావ కు ప్రతి విద్యార్థికి రెండు రూపాయలు ఇవ్వాలని, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను తొలగించకుండా జీవోను విడుదల చేసి, మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 25 రూపాయలు ఇవ్వాలని గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు పదివేల రూపాయల కనీస వేతనాన్ని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, నాయకులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు నిర్మల, సంధ్య, ఉపేంద్ర, పారిజాత, శ్వేత, పుష్ప, పూర్ణిమ, రమ, వరలక్ష్మి, వరమ్మ, రూప, లక్ష్మి, కౌసల్య, సంతోష, రేణుక, వెంకటమ్మ, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు....

## ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్లో చేరిన గులాబీ నేతలు







**రంగారెడ్డి అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలకు విసుకు చెందిన రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని దండు మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిలు చెప్పారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు మెడలో కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు......

## ఈనెల 26న కామ్రేడ్ గొడ్డేటి దేవుడు పదవ వర్ధంతి

సిపిఐ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** భారతి కమ్యూనిస్టు పార్టీ చింతపల్లి మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేవుడు 10 వ వర్ధంతి ఈ నెల 26న వెలగల పాలెంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతం ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి గొడ్డేటి దేవుడు వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఈ వర్ధంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దేముడు అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు

## ఏ మల్లవరం గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**రౌతులపూడి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం ఏ మల్లవరం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఆట స్థలం లేకపోవడంతో క్రీడా కార్యక్రమాలకు దూరమవుతున్నారనే విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా వెంటనే స్పందించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంత ముఖ్యమో గుర్తించి, తన సొంత నిధుల నుండి లక్ష రూపాయల విరాళాన్ని గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం అందజేశారు ఈ నిధులతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసి, విద్యార్థులు ఆడుకునేందుకు మరియు శిక్షణ పొందేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ఎమ్మెల్యే పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థలాన్ని అందంగా తీర్చిదిద్ది చిన్నారులు సంతోషంగా ఆడుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ "విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠ్య విద్యతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరం. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయి. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా మరియు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తాను" అని అన్నారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, క్రీడా పరికరాలు, సాంకేతిక సదుపాయాల పెంపు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారం మరువలేనిది అంటూ విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

## మర్రిపాలెం మహిళ డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ పేస్ శిక్షణ

కళాశాల ప్రిన్సిపల్ కర్రీ సుధా






**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కర్రీ సుధా తెలిపారు. గురువారం మండలంలో మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కోఫోకన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కర్రి సుధా మాట్లాడుతూ విద్యార్థులకు 30 రోజులపాటు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం పిఎం ఉష అండర్ స్కీం ద్వారా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు మర్రిపాలెం చింతపల్లి పాడేరు అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి అవకాశం కల్పించిన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి . కు పాండు కరాటే అకాడమీ ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి కె టి మహాలక్ష్మి కరాటే ఇన్స్ట్రక్టర్ సూర్యప్రకాష్ పిడి లక్ష్మీ రమణమ్మ అధ్యాపకులు రాజు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రౌతులపూడి మండలంలో పలు కుటుంబాల్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**రౌతులపూడి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండల ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి తండ్రి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈరోజు ఎం. కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం లోని వారి కుటుంబాన్ని పరామర్శించి రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామ మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళ్ళ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభా రాజా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు రౌతులపూడి, శంఖవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..




**దేవనకొండ అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ 25,26 తేదీల్లో కర్నూల్ లో జరుగు సిఐటియు 13వ జిల్లా మహాసభ లను జయప్రదం చేయలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు ముకెల్ల అశోక్ లు మండల కార్మిక వర్గాన్ని కోరారు ఈనెల 25 26 తేదీలలో కర్నూలు కార్మిక కర్షక భవనం నందు జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు గురువారం నాడు హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభలకు కర్నూల్ మాజీ శాసనసభ్యులు సిఐటియు అఖిల భారత నాయకులు ఎం. ఏ.గఫూర్ గారు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడుదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ఎనిమిది గంటల పని విధానాన్ని స్థానంలో 12 గంటలకు పని విధానాన్ని తీసుకొస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ విధానాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని వారు పేర్కొన్నారు, ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లు తీసుకువస్తుందని కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి వీటికి వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన అన్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్యంగా ఉద్యమాలకు జిల్లా మహాసభలు నాంది కాబోతున్నాయని వారి పేర్కొన్నారు...

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..**

**దేవనకొండలో వామపక్ష, ప్రజాసంఘాల సమావేశంలో నాయకుల డిమాండ్..**



**దేవనకొండ అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎమ్. వీరన్న లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని అన్ని సచివాలయ కార్యదర్శులకు రైతులతో కలిసి వినతి పత్రాలు అందించాలని, అలాగే సోమవారం నాడు అన్ని రాజకీయ పార్టీలకతీతంగా రైతులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం వ్యవసాయ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కావున రైతుల కోసం జరిగే ఈ ఆందోళన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.శేఖర్, రషీద్, కె.భాస్కర్, గిడ్డయ్య,బాషా తదితరులు పాల్గొన్నారు.

## వై యస్సార్ సీపీ ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, ముద్రగడ గిరిబాబు**



**ప్రత్తిపాడు అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రవేటికరణ కు వ్యతిరేకంగా ఈ నెల 28వ తేదీన నియోజకవర్గం లో వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమ కార్యకమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అన్నారు జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన మెడికల్ కాలేజీల ప్రవైటి కరణకు వ్యతిరేకంగా వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమ పోస్టర్ ను కాకినాడ లో వైసీపీ పార్టీ కార్యాలయం లో దాడిశెట్టి రాజా అధ్యక్షతన కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు

## నిలువ నీడ లేక చెట్టు కింద జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి



**చెరుకుపల్లి అక్టోబర్ 23 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఆరుంభాకాలో రోడ్డు పక్కన జీవిస్తున్న కొమరగిరి సుబ్బారావు కుటుంబం నిలువ నీడ లేక చెట్టు కింద జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి ఈ విషయాన్ని యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ నాయకత్వం బాపట్ల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రకాష్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళగా వెంటనే స్పందించి విజిట్ చేయడం జరిగినది అలాగే ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ ఓ ప్రకాష్ గారు యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు (రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య ఎంబీఏ. ఎల్ ఎల్ బి.బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ పాల్గొన్నారు

## పాత కక్షలతోనే సోనుసింగ్ పై కాల్పులు....

**గోవుల విషయంలో ఎటువంటి సంబంధం లేదు....**

**నలుగురు స్నేహితులు కలిసి కాల్పులు జరిపారు....**

**ఇబ్రహీంతో పాటు మోసీన్ శ్రీనివాసును అదుపులోకి తీసుకున్నాం...**

**పరారీలో ఉన్న హనీ ఖురేషి కోసం గాలింపు చర్యలు చేపట్టాం....**

**పోచారంలో గోరక్షకుపై జరిపిన కాల్పుల ఘటనపై రాచకొండ తీపి సుధీర్ బాబు....**



**ఘట్కేసర్ అక్టోబర్ 23. (అఖండభూమి న్యూస్):** పాత కక్షలు తోనే గోరక్షకులు సోను సింగ్ పై ఇబ్రహీం అతని స్నేహితులు కాల్పులు జరిపారని రాచకొండ సిపి సుధీర్ బాబు చెప్పారు. గురువారం నాడు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోను సింగ్ వల్ల తమకు వ్యాపారంలో నష్టం వచ్చిందని ఇబ్రహీం కక్షపెంచుకొని గత కొన్ని రోజులుగా సోను సింగ్ ఇబ్రహీం మిగతా నిందితుల మధ్య ఫోన్ కాల్స్ కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా పోచారంలో గోరక్షకు ప్రశాంత్ సింగ్ అలియాస్ సోను సింగ్ పై కాల్పుల ఘటన నేపథ్యంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. నిన్న కలిసి మాట్లాడుకుందామని సోను సింగును యాసంపేట వద్ద సమీపంలోని వెంచర్లోకి ఇబ్రహీం అతని స్నేహితులు తీసుకువెళ్లి కాల్పులు జరిపారని తెలిపారు. అంతకుముందు ఘటన స్థలానికి అందరూ వచ్చిన తర్వాత గంటసేపు మాట్లాడుకున్న తర్వాతే కాల్పులు జరిపారని తెలిపారు. ఈ కాల్పుల కేశవ్ ఇబ్రహీంతో పాటు మోసిన్, శ్రీనివాస్, హనీఫ్ కురేసి లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇది అనుకోకుండా జరిగిన సంఘటన కాదని అందరూ అనుకునే కలుసుకున్నారని చెప్పారు. గంటసేపు మాట్లాడుకున్న తర్వాత ఈ ఘటన జరిగిందని అన్నారు. వీళ్ళ మధ్య జులై నుంచి సంబంధాలు ఉన్నాయని తమ విచారణలో తేలిందని చెప్పారు. పూర్తి విచారణలో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. పరారీలో ఉన్న నిందితుడు హనీఫ్ కురేసి కోసం పోలీసులు గాలిస్తున్నారని తెలిపారు. ఘటన జరిగిన గంట వ్యవధిలోనే కేసును చేయించడంతోపాటు నిందితులను పోలీసులు పట్టుకున్నారని స్పష్టం చేశారు. ఈ కేసు పై ఉదంతులు నమ్మదని సూచించారు. కేసు దర్యాప్తు జరుగుతుందని, ప్రజలు దుష్ప్రచారాలు నమ్మొద్దని కోరారు, కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే మీడియాకు వివరిస్తామని చెప్పారు....




# కుర్ర షేర్లు కుమ్మేశాయ్ మదుపరులకు లాభాల పంట

**స్టాక్ మార్కెట్‌లో సాయి లైఫ్, మొబీక్విక్, విశాల్ మెగా మార్ట్ ఎంట్రీ అదుర్స్**

**తొలిరోజునే 90 శాతం వరకు పెరిగిన షేర్ల విలువ**



పబ్లిక్ ఇష్యూకు వచ్చిన ఆయా సంస్థలు.. బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో తమ షేర్లను నమోదు చేశాయి. దీంతో వీటికి మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. నిజానికి అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీలు భారీగా నష్టపోయినా.. ఈ కంపెనీల షేర్లు మాత్రం ఆకర్షణీయ లాభాలను అందుకోవడం గమనార్హం. కాగా, హైదరాబాద్ ఆధారిత సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, గురుగ్రామ్‌కు చెందిన మొబీక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్, విశాల్ మెగా మార్ట్ లిమిటెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయ్యాయి. తొలిరోజున సాయి లైఫ్ 39 శాతానికిపైగా, మొబీక్విక్ 90 శాతం వరకు, విశాల్ మెగా మార్ట్ 43 శాతానికిపైగా లాభపడ్డాయి. సాయి లైఫ్ షేర్లు బీఎస్ఈలో 43.54 లక్షలు, ఎన్ఎస్ఈలో 466.59 లక్షల మేర చేతులు మారాయి. అలాగే మొబీక్విక్ షేర్లు బీఎస్ఈలో 26.03 లక్షలు, ఎన్ఎస్ఈలో 295.75 లక్షల మేర ఎక్స్ఛేంజ్ అయ్యాయి. ఇక విశాల్ మెగా మార్ట్ షేర్లు బీఎస్ఈలో 795.19 లక్షలు, ఎన్ఎస్ఈలో 7,287.32 లక్షల మేరకు ట్రేడ్ అవడం జరిగింది. ఉదయం స్టాక్ మార్కెట్లు మొదలైన దగ్గర్నుంచే ఈ మూడు కంపెనీల షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. స్టాక్ మార్కెట్‌లో ఓవరాల్ ట్రెండ్‌తో సంబంధం లేకుండా చివరిదాకా ఆ జోష్ పెరుగుతూపోవడంతో ఈ సంస్థలకు లిస్టింగ్ డే గుర్తుండిపోయేలా నిలిచింది. రూ.3,043 కోట్లతో ఔషధ రంగానికి చెందిన సాయి లైఫ్ ఐపీవో, రూ.572 కోట్లతో డిజిటల్ పేమెంట్స్ రంగానికి చెందిన మొబీక్విక్ ఐపీవో, రూ.8,000 కోట్లతో రిటైల్ రంగానికి చెందిన విశాల్ మెగా మార్ట్ ఐపీవోలు వచ్చాయి. ఇదిలావుంటే గురువారం మరో 5 సంస్థలు స్టాక్ మార్కెట్లలో నమోదు కానున్నాయి. డీఏఎం క్యాపిటల్, ట్రాన్స్‌రైల్ లైటింగ్, సనాథన్ టెక్స్‌టైల్స్, కాంకర్డ్ ఎన్విరో సిస్టమ్స్, మమతా మెషినరీ కంపెనీలు రాబోతున్నాయి. దీంతో ఈ నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగైన కంపెనీల సంఖ్య 9కి చేరనున్నది. ఈ నెల 6న సురక్ష డయాగ్నోస్టిక్ ఎంట్రీ ఇచ్చిన సంగతి విదితమే. దీని ఐపీవో పరిమాణం రూ.846.25 కోట్లు.

### నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు...

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా నష్టాలకే పరిమితమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 502.25 పాయింట్లు లేదా 0.62 శాతం క్షీణించి 80,182.20 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 634.38 పాయింట్లు పతనమైంది. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ 137.15 పాయింట్లు లేదా 0.56 శాతం దిగజారి 24,198.85 వద్ద నిలిచింది. సోమ, మంగళవారాల్లోనూ సూచీలు నిరాశపర్చిన విషయం తెలిసిందే. ద్రవ్యసమీక్షలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచబోతున్నదన్న అంచనాల మధ్య మదుపరులు కొనుగోళ్లకు దూరమయ్యారు. మరోవైపు విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి అదేపనిగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటుండటం, డాలర్‌తో పోల్చితే అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. కాగా, సెన్సెక్స్‌లో టాటా మోటర్స్, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.61 శాతం పడిపోయాయి. రంగాలవారీగా యుటిలిటీస్, పవర్, క్యాపిటల్ గూడ్స్, మెటల్, ఇండస్ట్రియల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు 2.06 శాతం నుంచి 1.20 శాతం వరకు నష్టపోయాయి.

### సంఘీకి అదానీ దెబ్బ...

అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్స్‌ను విలీనం చేస్తామన్న అదానీ గ్రూప్ ప్రకటన సంఘీ ఇండస్ట్రీస్ మదుపరులకు ఎంతమాత్రం రుచించలేదు. ఈ క్రమంలోనే బుధవారం ట్రేడింగ్‌లో సంఘీ ఇండస్ట్రీస్ షేర్ విలువ 52 వారాల కనిష్ఠాన్ని తాకింది. బీఎస్ఈలో 11.91 శాతం కోల్పోయి రూ.67.76 వద్ద, ఎన్ఎస్ఈలో 11.83 శాతం క్షీణించి రూ.67.80 వద్ద స్థిరపడ్డాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ ఇండస్ట్రీస్‌ను, ఈ ఏడాది ఆగస్టులో పెన్నా సిమెంట్స్‌ను అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ హస్తగతం చేసుకున్నది విదితమే.

# ఇది ఎకో షో!!










మనిషి వినూత్న ఆలోచనలు ఒకవైపు.. అత్యాధునిక టెక్నాలజీ మరో వైపు. ఇంకేముందీ.. ఆవిష్కరణలకు అంతేలేదు. ప్రతి చిన్న అవసరానికీ ఓ యంత్రాన్ని తయారు చేసేస్తున్నాడు. కావాలంటే ఈ డివైజ్‌ని చూడండి. దీని పేరు అమెజాన్ ఏకో షో 21. ఇదో కొత్త స్మార్ట్ డిస్‌ప్లే. చూడ్డానికి కంప్యూటర్ మానిటర్‌లా ఉందని అనుకోవద్దు. ఇది అమెజాన్ సంస్థ రూపొందించిన ప్రత్యేక డిస్‌ప్లే డివైజ్. ఇంట్లో పలు అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని దీన్ని తీర్చిద్దారు. ఇదేం చేస్తుంటే.. మీకు ఎంటర్‌టైన్మెంట్ కావాలంటే.. టీవీలా మారిపోతుంది. ఇంటికి రక్షణ కల్పించే వెబ్ కెమెరాలా పని చేస్తుంది. వీడియోలు షూట్ చేసే వీడియో కెమెరాలా రూపుదాలుస్తుంది. ఇంకా చెప్పాలంటే.. ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్స్ మాట్లాడే ప్రొఫెషనల్ డివైజ్‌లానూ పని చేస్తుంది. ఈ పరికరం తాకే తెర పరిమాణం 21 అంగుళాలు. ఇంటి నిర్వహణను మరింత సులభతరం చేస్తుంది. దీంట్లోని 13 మెగాపిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరాతో గది మొత్తాన్ని చిత్రీకరించొచ్చు. వీడియో కాల్స్ కోసం మెరుగైన ఫ్రేమింగ్‌ను అందిస్తుంది. 65% ఎక్కువ జూమ్, డబుల్ ఫీల్డ్ ఆఫ్ వ్యూతో.. మీరు కిచెన్‌లో కదులుతున్నప్పుడు కూడా ఎప్పుడూ ఫ్రేమ్‌లోనే ఉంటారు. అంతేకాదు.. ఆధునిక వైఫై సపోర్ట్‌తో వీడియోలను వేగంగా స్ట్రీమింగ్ చేయొచ్చు. డబుల్ బాస్‌తో ఆడియో నాణ్యత అదుర్స్!

ధర: రూ.42,000

### ఐక్యూ పెంచుకుని కొత్తగా..!!

మొబైల్ తయారీ రంగంలో తనదైన ముద్ర వేసింది వివో. ఇప్పుడు మరో ఉప బ్రాండ్ 'ఐక్యూఓఓ' పేరుతో మార్కెట్‌లో సందడి చేస్తున్నది. ఈ నేపథ్యంలోనే కొత్త స్మార్ట్‌ఫోన్ 13ని భారతదేశంలో విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఫోన్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 13 తెర పరిమాణం 6.82-అంగుళాలు. డిస్‌ప్లే. 50% ట్రిపుల్ కెమెరా సిస్టమ్ ఉంది. ఫోన్ వెనక భాగంలో 50% 921 ప్రాథమిక సెన్సర్, 50% అల్ట్రా వైడ్ లెన్స్.. అలాగే, 50% టెలీఫొటో లెన్స్ ఉన్నాయి. దీంట్లో మరో ప్రత్యేకత ఏంటంటే.. ఫోన్ ప్రైమరీ కెమెరాల చుట్టూ 'లైట్ ఫ్లాష్' ని ఏర్పాటు చేశారు. కాల్స్, మెసేజ్‌లు వస్తే.. ఈ లైట్ ఆటోమాటిక్‌గా ఫ్లాష్ అవుతుంది. చార్జింగ్ స్టేటస్‌ని కూడా ఫ్లాష్ లైట్‌లో చూడొచ్చు. బ్యాటరీ సామర్థ్యం 6,000%. 120% ఫాస్ట్ చార్జింగ్‌తో చార్జ్ చేయొచ్చు. 69 రేటింగ్ నీళ్లు, దుమ్ముధూళి నుంచి రక్షణ కల్పిస్తుంది. %ఊూూ% 13 ఆండ్రాయిడ్ 15 ఆధారిత 15పై పనిచేస్తుంది.

ధర : రూ. 55,000

### విలువైన వాటి కోసం..

ఇంట్లో విలువైన వస్తువులకు తగిన రక్షణ గురించి ఆలోచిస్తుంటాం. ప్రత్యేక లాకర్లను తయారు చేయించుకుంటాం. వాటికి మరింత అదనపు రక్షణ వలయాన్ని పెట్టుకోవాలనుకుంటే.. యేల్ సంస్థ తయారు చేసిన ని అమర్చుకుంటే సరి. మీ వార్డ్‌రోబ్ లేదా కేబినెట్‌లకు ఈ లాక్‌ని సులభంగా అమర్చవచ్చు. దీన్ని ఒక్కసారి ఇన్‌స్టాల్ చేసుకున్నాక.. మీ ఫింగర్ ప్రింట్ లేనిదే.. ఈ సరుగుని తెరవలేరు. ఇది మూడు రంగుల్లో అందుబాటులో ఉంది. ఇంట్లో ఇతర కుటుంబ సభ్యుల ఫింగర్ ప్రింట్స్‌ను కూడా జత చేయొచ్చు. మొత్తం 10 మంది యూజర్ల ప్రింట్స్‌ని తీసుకుంటుందిది. ఏదైనా అత్యవసర సందర్భాల్లో యూఎస్‌బీ పోర్ట్‌తోనూ అన్‌లాక్ చేయొచ్చు.

ధర: రూ.2,199

### మినీ ధరతో.. మ్యాగ్జిమమ్!



టెక్నాలజీ ప్రియుల్లో బ్రాండ్‌బాబులు చాలామందే ఉంటారు. వారిలో ఎక్కువశాతం మంది 'యాపిల్' చేతబుచ్చుకుని తిరిగేవారే. డెస్క్‌టాప్ యూజర్లదీ అదే రూటు. మినీ మ్యాక్‌లను జేబులో పెట్టుకుని వెళ్లిపోతుంటారు. మరైతే, మీరు కూడా ఇదే బ్రాండ్‌బాబుల జాబితాలో చేరొచ్చు. 'అబ్బే.. మాదంత బడ్జెట్ కాదబ్బా..!!' అని అనుకోనక్కర్లేదు. ఎందుకంటే యాపిల్ మ్యాక్ మినీ ధర కాస్త తగ్గింది. ఓ హైఎండ్ ల్యాపీ ధరలోనే మధ్య తరగతి యూజర్లకూ దగ్గరవుతున్నది. తక్కువ పరిమాణంతో డెస్క్‌టాప్ అవసరాల్ని తీర్చేలా రూపొందించారు. ఇది 5ఐ5 అంగుళాల పరిమాణంలో ఉండటం వల్ల ఇంట్లో ఎక్కడైనా సులభంగా ఉంచుకోవచ్చు. చిప్‌లు ఉన్నాయి. ఇవి ఇంటెల్, ఏఎండీ చిప్‌ల కంటే వేగంగా పని చేస్తాయి. రోజువారీ పనులు నిర్వహించడంలోనే కాకుండా, కోడ్ కంపైలింగ్, వీడియో ఎడిటింగ్ వంటి కష్టమైన పనులను కూడా సులభంగా చేసుకోవచ్చు. వంటి అనేక అప్లికేషన్లు బాక్స్‌లోనే అందుబాటులో ఉంటాయి. ప్రాథమిక మోడల్ ధర రూ. 59,900గా ఉంది. కానీ విద్యార్థులు దీనిని రూ. 49,900కే కొనుగోలు చేయవచ్చు.

# రిక్రూట్‌మెంట్ నిలిపేసిన టెక్ కంపెనీ ఇక ఏఐపైనే ఆధారం



బై నౌ పే లేటర్ సేవలకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ క్లార్నా నూతన రిక్రూట్‌మెంట్‌లను నిలిపేసిందని. ఇటీవలే ఆ కంపెనీ సీఈఓ సెబాస్టియన్ సిమియాట్‌కోవ్స్కి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఇప్పుడు సాంప్రదాయకంగా మానవ ఉద్యోగులు నిర్వహించే దాదాపు అన్ని పనులను చేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఓ చానల్ నిర్వహించిన ఇంటర్వ్యూలో, సిమియాట్‌కోవ్స్కి ఏఐ కంపెనీలో అనేక పాత్రలను నిర్వహించగలిగే స్థాయికి ఎదిగిందని సూచించారు. ఒక సంవత్సరం క్రితం నుంచే క్లార్నా కొత్త సిబ్బందిని నియమించుకోవడం ఆపివేసిందని దాని వల్ల శ్రామికశక్తి క్రమంగా తగ్గిందని సిమియాట్‌కోవ్స్కి వెల్లడించారు. గతంలో 4,500 మంది ఉద్యోగులు ఉన్న కంపెనీ ఇప్పుడు 3,500 మందిని కలిగి ఉంది. సాంకేతిక సంస్థల్లో సాధారణంగా వార్షిక అట్రిషన్ రేటు కారణంగా 20 శాతం రీప్లేస్‌మెంట్‌లు ఉంటాయి. అయితే ఆ స్థానాలను భర్తీ చేసుకోకుండా క్లార్నా వర్క్‌ఫోర్స్‌ను కుదించడాన్ని ఎంచుకుంది. ముఖ్యంగా ఆటోమేషన్ కోసం ఏఐను వినియోగిస్తున్నారు. ఈ మార్పు ఉన్నప్పటికీ ప్రస్తుత ఉద్యోగుల జీతాలు ప్రతికూలంగా ప్రభావితం కాకూడదని సిమియాట్కోవ్స్కి సూచించారు. వాస్తవానికి తక్కువ మంది సిబ్బంది కారణంగా క్లార్నాకు సంబంధించిన మొత్తం జీతం ఖర్చులు తగ్గుతున్నందున మిగిలి ఉన్న వారికి భారీగా జీతం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం గురించి ప్రపంచవ్యాప్త చర్చలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూ వైరల్ అయ్యింది. మెకిన్సే కంపెనీ 2023 నివేదిక ప్రకారం ఏఐ అభివృద్ధి చెందుతూనే ఉందని, ముఖ్యంగా 2030 నాటికి మిలియన్ల మంది కార్మికులు కొత్త ఉద్యోగాలు చూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కొత్త సిబ్బందిని చురుగ్గా నియమించకూడదని క్లార్నా తీసుకున్న నిర్ణయం ఏఐ ఇప్పటికే ఎలా రూపాంతరం చెందుతోందనేదానికి ఒక నిర్దిష్ట ఉదాహరణగా పరిగణించాలని నిపుణులు చెబుతున్నారు. క్లార్నా వెబ్‌సైట్‌లో కొన్ని ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు పేర్కొంటున్నప్పటికీ ఇంజనీరింగ్‌లో ముఖ్యమైన పాత్రలకు మాత్రమే నియామకాలు చేస్తున్నారని వివరిస్తున్నారు. కాలక్రమేణా ఏఐ వారి కార్యకలాపాల్లో విలీనం అవుతున్నందున టెక్ కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్ వ్యూహాలను క్రమంగా సర్దుబాటు చేస్తున్నాయని పేర్కొంటున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559